# ప్రజా తపన
prajathapana.com
News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక:74 బుధవారం 03 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-





# పాస్‌పోర్టులో తండ్రి పేరును తొలగించండి

## ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**

దేశ రాజధాని ఢిల్లీ హైకోర్టు తాజాగా ఓ సంచలన తీర్పును వెల్లడించింది. తన కుమారుడి పాస్‌పోర్టు విషయమై ఓ ఒంటరి తల్లి వేసిన పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం.. ఆమెకు అనుకూలంగా కీలక తీర్పు ఇచ్చింది. పుట్టక ముందే కుమారుడిని వదిలిపెట్టి వెళ్లిపోయిన తండ్రి పేరును పాస్‌పోర్టులో చేర్చాల్సిన అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. ఆమె మైనర్ కుమారుడి పాస్‌పోర్టులో వెంటనే తండ్రి పేరును తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. పాస్‌పోర్ట్ మాన్యువల్ 2020 దీనికి సంబంధించిన పలు షరతులను స్పష్టంగా పేర్కొన్నందున మైనర్ బాలుడి పాస్‌పోర్టులో అతడి తండ్రి పేరు ఉండాల్సిన అవసరం లేదంటూ జస్టిస్ ప్రతిభా ఎం సింగ్ తీర్పు ఇచ్చారు.

తాను ఒంటరి తల్లి అయినందున తన కుమారుడి పాస్‌పోర్టు నుంచి అతడి తండ్రి పేరును తొలగించాలని ఓ మహిళ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన కొడుకు పుట్టక ముందే అతడి తండ్రి వదిలి వెళ్లిపోయాడని తన పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. దాంతో తాను ఒంటరిగా తన కుమారుడిని పెంచానని, తన కొడుకు పాస్‌పోర్టులో తండ్రి పేరును తొలగించి కొత్తది ఇవ్వాలని ఆమె కోరారు. ఈ పిటిషన్‌ను సోమవారం పరిశీలించిన జస్టిస్ ప్రతిభా ఎం సింగ్.. "తండ్రి బిడ్డను పూర్తిగా వదిలిపెట్టిన కేసు ఇది. మైనర్ కుమారుడి పాస్‌పోర్టులో నుంచి తండ్రి పేరును తొలగించి కొత్తది జారీ చేయాలని పాస్‌పోర్టు అధికారులను ఆదేశిస్తున్నాం. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో తండ్రి పేరును తొలగించడంతో పాటు ఇంటిపేరునూ సైతం మారు ్చకునే వెసులుబాటు ఉంది" అంటూ తీర్పును వెల్లడించారు.

# పూర్తయిన పార్లమెంట్ భవనం



**ప్రజా తపన ,న్యూఢిల్లీ**

ఢిల్లీలో సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన నూతన పార్లమెంట్ భవనం ఎప్పుడు ప్రారంభిస్తారా అని దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయితే ఈ విషయంపై తాజాగా కేంద్ర ప్రజా పనుల విభాగం వర్గాలు స్పందించాయి. ప్రారంభోత్సవం కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు ప్రారంభించనిట్లు అధికారుల వర్గాలు తెలిపాయి. ఈ నెలాఖరులోగా దీనిని ప్రారంభించేందుకు కేంద్రం ప్రణాళికలు చేస్తున్నట్లు వెల్లడించాయి. పుష్పాల అలంకరణతో పాటు ఇతర పనుల కోసం రూ.14 లక్షలకు సైతం టెండర్లు

02



## ఎన్సీపీ అధ్యక్ష పదవికి శరద్ పవార్ రాజీ నామా

**ప్రజా తపన ,ముంబై :**

: ఎన్సీపీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు శరద్ పవార్ తెలిపారు. ముంబైలో పుస్తక ప్రచురణ కార్యక్రమంలో పవార్ మాట్లాడుతూ.. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష పదవి నుంచి పదవీ విరమణ పొందాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈక్రమంలోనే తాను రాజీనామా చేస్తున్నాని ప్రకటించి అందరినీ షాక్ కు గురి చేశారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ అధ్యక్షుడు శరద్ పవార్ రాజకీయం మొదటి నుండి అంచనాలకు భిన్నంగా ఉంటూ

02

# 1.78లక్షల టీచర్ పోస్టుల భర్తీకి నీతీశ్ కేబినెట్ ఆమోదం

**ప్రజా తపన ,పట్నా:**



బిహార్ సీఎం నీతీశ్ కుమార్ సారథ్యంలోని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భారీ సంఖ్యలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ స్కూళ్లలో ఖాళీగా ఉన్న 1.78లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం ఉద్యోగాల్లో 85,477 ప్రైమరీ టీచర్ పోస్టులు ఉండగా.. 1,745 మాధ్యమిక, 90,804 ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా కేబినెట్ సెక్రటేరియట్ అదనపు చీఫ్ సెక్రటరీ ఎస్.సిద్దార్థ్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.78లక్షల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదించినట్టు వెల్లడించారు. ఈ పోస్టులను బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేస్తామన్నారు. అతి త్వరలోనే ఈ ప్రక్రియను ప్రారంభించి ఈ ఏడాది చివరి నాటికే పూర్తి చేస్తామని విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్‌లో జేడీయూ, ఆర్జేడీ, కాంగ్రెస్ కలిసి మహాకూటమిగా ఏర్పడి నీతీశ్ కుమార్ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

దీంతో పాటు ఈ ఏడాది సెప్టెంబర్ 30 (అర్ధరాత్రి) నుంచి గయ, ముజఫర్ పూర్‌లలో 15 ఏళ్లు దాటిన అన్ని కమర్షియల్ వాహనాలు, డీజిల్‌తో నడిచే బస్సులు, ఆటోల కార్యకలాపాలను నిషేధించాలనే రవాణాశాఖ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందని సిద్ధార్థ్ వెల్లడించారు. ఈ రెండు నగరాల్లో డీజిల్ బస్సులు/ఆటోల యజమానులు సీఎన్‌జీకి మారేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే పట్నాలో ఈ విధానం అమలు చేసేందుకు రవాణాశాఖ సర్క్యులర్ జారీ చేయగా.. తాజాగా ఈ రెండు నగరాల్లోనూ అదే తరహాలో 15 ఏళ్లు దాటిన డీజిల్ బస్సులు/ఆటోల కార్యకలాపాలపై నిషేధానికి సంబంధించి తాజాగా కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

# జమ్మూకశ్మీర్ లిథియం నిక్షేపాల వేలం ఈ ఏడాదే!

**ప్రజా తపన ,జమ్మూకశ్మీర్:**

కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్‌లో ఇటీవల వెలుగు చూసిన లిథియం నిక్షేపాల వేలానికి రంగం సిద్ధమవుతోంది. ఈ ఏడాది చివరి నాటికి వేలం నిర్వహించే అవకాశం ఉందని గనుల శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ తెలిపారు. భాగస్వామ్య పక్షాలతో ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని, డిసెంబర్ నాటికి వేలం ప్రక్రియ నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. దీనిపై త్వరలో పార్లమెంట్‌లో చర్చ జరగనుందని వెల్లడించారు.

జమ్మూకశ్మీర్‌లోని రియాసి జిల్లాలో సలాల్ హైమాన ప్రాంతంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో భారీగా లిథియం నిల్వలు ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించింది. మొత్తం 59 లక్షల టన్నుల రిజర్వులు వెలుగు చూసినట్లు తెలిపింది. విద్యుత్ వాహనాల్లో వినియోగించే బ్యాటరీలకు లిథియం ఎంతో కీలకం. ఈ విషయంలో భారత్ ప్రస్తుతం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఈ క్రమంలో లిథియం నిల్వలు బయటపడడం కొత్త ఆశలు రేపాయి. జమ్మూకశ్మీర్లో వెలుగు చూసిన ఈ నిల్వలలను సమర్థంగా వినియోగించుకోగలిగితే.. విద్యుత్ వాహన విభాగంలో భారత్ ప్రపంచంలోనే నంబర్ 1గా నిలుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల చెప్పారు.



# గంగమ్మ తల్లి జాతరను ఘనంగా జరుపుకుందాం

## భూమన కరుణాకర రెడ్డి

**ప్రజా తపన ,తిరుపతి,**

శ్రీ శ్రీ శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయం దేశంలోనే పురాతనమైనదని జానపద సంస్కృతి తిరుపతి నుండే ప్రారంభమైందని పల్లవుల కాలం నాడే నిర్మింపబడి ఆతరువాత చోళుల కాలంనాడు ఆరాదించబడినట్లు ఆ తరువాత సాక్షాత్తు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి గంగమ్మ తల్లిని తన చెల్లెలు గా భావించి

02



# పూర్తయిన పార్లమెంట్ భవనం

(మొదటిపేజీ తరువాయి)

పిలిచినట్లు తెలిపాయి. దీనికి సంబంధించి అధికారిక తేదిని త్వరలోనే ప్రకటించనున్నట్లు స్పష్టం చేశాయి.
పార్లమెంట్ కొత్త భవనం నిర్మాణం దాదాపు పూర్తైంది. నిర్మాణ అనంతర పరిశీలన మాత్రమే ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. కేంద్ర గృహ, పట్టణ శాఖ కార్యదర్శి మనోజ్ జోషి, సీపీడబ్ల్యూడీ డీజీ శైలేంద్ర శర్మ పనుల పురోగతిని పరిశీలిస్తున్నారు. అయితే అలంకరణ బిడ్డింగ్ గెలుచుకున్న వారు.. తేదీ ప్రకటించిన మూడు రోజుల్లోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి. నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. ఇతర ప్రముఖులు సైతం ఈ కార్యక్రమానికి హాజరవుతారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాదాపు 64.500 చదరపు మీటర్ల పరిధిలో కొత్త పార్లమెంట్ భవనం ఉంది. ఒకేసారి 1,224 మంది ఎంపీలు కూర్చోవడానికి వీలుగా ఈ భవనాన్ని నిర్మించారు.

# ఎన్సీపీ అధ్యక్ష పదవికి శరద్ పవార్ రాజీ నామా

(మొదటిపేజీ తరువాయి)

వచ్చింది. ఇప్పుడు అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం కూడా అలాంటి ఓ కీలక నిర్ణయమే. ఈ మధ్య పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విమర్శలు వచ్చినప్పటికీ శరద్ పవార్ ఆయనకు బహిరంగంగా మద్దతు పలకడం చర్చనీయాంశంగా మారింది. హిండెన్ బర్గ్ రీసెర్చ్ తర్వాత గౌతమ్ అదానీపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందులో ఎన్సీపీ మిత్రపక్షమైన కాంగ్రెస్ కూడా ఉంది. కానీ శరద్ పవార్ మాత్రం గౌతమ్ అదానీకి బహిరంగంగానే సపోర్ట్ చేస్తూ అలాంటి కమిటీ ఏర్పాటు చేసి విచారించాల్సిన అవసరం లేదని అన్నారు.కొన్ని రోజులుగా విపక్ష పార్టీలు మోదీ విద్యార్హతలపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. కానీ పవార్ మాత్రం మోదీ విద్యార్హతలు సమస్యే కాదని అన్నారు. మిత్రపక్షాలన్నీ బీజేపీని ఏదో విధంగా టార్గెట్ చేసుకుంటే పవార్ మాత్రం ఇలాంటి వైఖరి కనబరచడంపై విమర్శలు వచ్చాయి. పవార్ తన తదుపరి రాజకీయ ఎత్తుగడ కోసమే బీజేపీకి సహకరిస్తున్నారన్న ఊహాగానాలకు తెరతీసింది.ఎన్సీపీని అధికారంలో ఉంచేందుకు శరద్ పవార్ ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరు అనే నానుడికి శరద్ పవార్ రాజకీయం సరిగ్గా సరిపోతుంది. 1999లో కాంగ్రెస్ నుంచి విడిపోయి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ స్థాపించారు. కానీ అదే శరద్ పవార్ అదే సంవత్సరం మహారాష్ట్రలో అధికారం పంచుకోవడానికి కాంగ్రెస్ తోనే పొత్తు పెట్టుకున్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఇటాలియన్ మూలానికి చెందిన వారని చెబుతూ కాంగ్రెస్ నుంచి వేరు కుంపటి పెట్టారు శరద్ పవార్. తిరిగి కాంగ్రెస్ తో కలిసినప్పుడు మాత్రం ఆ అంశం కేంద్రానికి సంబంధించినది అని రాష్ట్రానిది కాదని వ్యాఖ్యానించారు. 2004లో కేంద్రంలో యూపీఏ అధికారంలోకి వచ్చినప్పుడు కూడా మిత్రపక్షంలోనే ఉన్నారు పవార్.2014లో తొలిసారిగా శివసేన, బీజేపీ వేర్వేరుగా ఎన్నికల్లో పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. కానీ అధికారం చేపట్టడానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ ను మాత్రం చేరుకోలేకపోయింది. బీజేపీకి రాజకీయ శత్రువైన పవార్.. ట్రస్ట్ మోషన్ సమయంలో సభ నుండి ఎన్సీపీ ఎమ్మెల్యేలను వాకౌట్ చేయించారు. అలా మెజార్టీ సంఖ్యను తగ్గించేందుకు పరోక్షంగా సహకరించారు. ఆ తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం గా అయ్యారు. ఆ తర్వాత శివసేన బీజేపీతో కలిసిపోయింది అది వేరే సంగతి.2019 ఎన్నికల్లో బీజేపీ, శివసేన వేర్వేరుగా పోటీ చేశాయి. ఈసారి కూడా బీజేపీ 105 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. శివసేనకు 56, ఎన్సీపీకి 54, కాంగ్రెస్ కు 44 స్థానాలు దక్కాయి. సీఎం పదవిని రెండున్నరేళ్ల పాటు తమకు కూడా ఇవ్వాలని శివసేన పట్టుబట్టగా బీజేపీ ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. ఆ సమయంలోనే శరద్ పవార్ తన రాజకీయ వ్యూహాన్ని అమలు పరిచారు. కాంగ్రెస్ తో కలిసి శివసేనతో అధికారం చేపట్టారు. సీఎం కుర్చీని శివసేనకే అప్పగించి వెనకుండి చక్రం తిప్పారు. శరద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. సీఎం పదవి మాత్రమే శివసేనకు వెళ్లగా రిమోట్ కంట్రోల్ మాత్రం పవార్ చేతుల్లోనే ఉంది. సీట్ల లెక్కల్లో మూడో స్థానంలో ఉన్న పార్టీని కూడా ఆయన తన వ్యూహాలతో అధికారంలోకి తీసుకువచ్చారు. శివసేన సీనియర్ నాయకుడు సంజయ్ రౌత్ మాట్లాడుతూ శరద్ పవార్ మనస్సును అర్థం చేసుకోవడానికి వంద జన్మలు ఎత్తాలని వ్యాఖ్యానించారు. ఆయన రాజకీయాన్ని చూసిన ఎవరైనా శరద్ పవార్ కు ఇది సరిగ్గా సరిపోతుందని ఒప్పుకోవాల్సిందే. ఆయన వ్యూహాలకు ప్రతిపక్షాలు చిత్తైపోవాల్సిందే అని ఎన్నో సార్లు రుజువు చేశారు.

# గంగమ్మ తల్లి జాతరను ఘనంగా జరుపుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

ఆలయాన్ని పునః ప్రతిష్టించమని రామానుజా చార్యుల సమకాలీకులు, అనంతాల్వారును ఆదేశించారని, అనంతాల్వారు తిరుపతిలో స్వామివారికి ప్రథమ భక్తుడు, తన గురువుగారైన తిరుమల నంబి పేరు మీద కోనేరు తవ్వి గంగమ్మతల్లి ఆలయాన్ని పునః ప్రతిష్టించినట్టు చారిత్రక ఆధారాలు ఉన్నాయని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి వివరించారు. తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి భక్తుడు అనంతాల్వారు తిరుమలలో తన భార్య నిండు గర్భవతిగా ఉన్నప్పుడు స్వామి వారి అభిషేకం కొరకు తిరుమలలో ఒక కోనేరును పరమ భక్తులైన వీరు త్రవ్వారని ఇప్పటికీ అనంతాల్వారు ట్యాంక్ గా పిలువబడుతున్నదని తెలిపారు. తిరుమల నంబిని శ్రీవెంకటేశ్వర స్వామి వారే ముద్దుగా తాత, తాతా అని పిలిచే వారట అందుకే గంగమ్మతల్లి గుడి ముందు తాతయ్య గుంట ను త్రవ్వినీచారని అందుకే ఈ దేవాలయం తాతయ్యగుంట గంగమ్మ గుడిగా ప్రసిద్ధి చెందిందని అన్నారు. ఆలయ పునః నిర్మాణ పనులు ఈ తరంలో జరగడం, మే 01 నుండి కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభించుకుని మే 05 న జగద్గురువు శ్రీశ్రీశ్రీ కంచి కామ కోటి పీటాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారిచే శ్రీ శ్రీ గంగమ్మ దేవత విగ్రహ పునః ప్రతిష్టాపన జరగనున్నదని అన్నారు. గత 500 ల సంవత్సరాలుగా తిరుమల శ్రీవారి నుండి తన చెల్లెలు గంగమ్మ తల్లికి సారె అందుతున్నదని, భారతీయ సంస్కృతిలో తోడబుట్టిన అక్క చెల్లెమ్మలకు సారె అందించడం మన సాంప్రదాయంగా ఉందని తెలిపారు.
ఈసారి జాతరను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అమ్మవారి జాతరను ఈ నెల 09 నుండి 16 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలలాగా ఈ జాతర మహోత్సవాన్ని నిర్వహించబోతున్నామని వివరించారు. గతంలో గంగమ్మ తల్లిని దర్శించుకుని స్వామివారి దర్శనానికి వెళ్ళేవారని, అందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలను సమర్పించే ముందు ఆచారం ప్రకారం శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకుని వెళ్ళిన విషయం మనకు తెలిసిందేనని ఈ ఆచారం కొనసాగించాలని ఆశిస్తున్నామని అన్నారు.

# ఒక అప్రైజర్ ముద్దు రెండవ అప్రజర్ వద్దు

# నినాదానికే యాజమాన్యం ఓటు

## నినాదాన్ని అప్రైజర్స్ కష్టాన్ని గుర్తించిన యూనియన్ బ్యాంక్ యాజమాన్యం






**ప్రజా తపన ,అనంతపురం:**

జిల్లా ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్స్ యూనియన్ ప్రెసిడెంట్ రాఘవాచారి ఆదేశాల మేరకు కార్మిక దినోత్సవం రోజున చేసిన మా కష్టాన్ని గుర్తించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్స్ యూనియన్ అప్రైజర్స్, దీనికి సహకరించిన ప్రతి ఒక్క అప్రైజర్ సోదరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్స్ యూనియన్ లీడర్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబా వలి అప్రైజర్ సోదరులందరికీ భవిష్యత్తులో ఎటువంటి కష్టం ఎదురైన న్యాయపోరాటానికి మా యూనియన్ వెన్నట్టు ఉంటామని మీడియా తో తెలియజేసిన అల్ ఇండియా యూనియన్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ లీడర్స్...
ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్స్ కిషోర్ ప్రేమ్ సాయి జయరాం ఆచారి, అరుణ్, రాజా, చంద్ర,బ్రాహ్మ,బషీర్ తదితరులు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాల టీచర్లను కాంట్రాక్టు టీచర్స్‌గా విధుల్లోకి తీసుకోవాలి

## విద్యాశాఖ మంత్రి కార్యాలయం ముట్టడించిన వందలాది మంది టీచర్లు

**ప్రజా తపన ,హైదరాబాద్ :**

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 937 మంది కస్తూరిబా పాఠశాల టీచర్లను కాంట్రాక్టు టీచర్స్‌గా విధుల్లోకి తీసుకోవాలని వందలాది మంది టీచర్లు నేడు విద్యాశాఖ మంత్రి కార్యాలయం ముట్టడించారు. ఈ ముట్టడికి వివిధ జిల్లాల నుండి పెద్ద యెత్తున టీచర్స్ కదలివచ్చారు. ఈ ఉద్యమానికి నిరుద్యోగ జాక్ ఛైర్మన్ నీల వెంకటేష్, నాయకత్వం వహించారు.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..అనంతరం టీచర్ల నుద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్రంలో వివిధ జిల్లాలలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో 17.11.2021 న నిబంధనల మేరకు కాంట్రాక్టు పద్ధతిన నియమించబడిన 937 మంది టీచర్సు రెండు సంవత్సరాలుగా చిత్తశుద్ధితో ఇతర సిబ్బందితో సహా విధి నిర్వహణ నిర్వహిస్తున్నారు. హఠాత్తుగా వీరిని 09.03.2022న పిఇటి లను 23.04.2022 న పిజి టీచర్స్ ను, స్కూల్ టీచర్స్ ను అధికారులు విధులకు హాజరు కావద్దని మౌఖికంగా ఆదేశాలు జారీ చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికే కస్తూరిబా పాఠశాల లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయినిలతో సమానంగా వేతనం రెగ్యులర్ గా ఇస్తామని నియామకం చేసి ఇప్పుడు వేతనం చెల్లించకుండానే మౌఖిక ఆదేశాలతో తొలగించారు. "సమాన పనికి సమాన వేతనం" అన్న సుప్రీంకోర్టు తీర్పు నిబంధన ప్రకారం వీరికి కనీసం చేసిన పనిదినములకు సరియగు వేతనం చెల్లించలేదు. జనవరి నెలలోమేము లినీతిని టతీనీఎ ష్టనీఎవ టబీబితివబ ఉ టజీఎ ఎఎ టజీఎ టబీబితివబ కూడా చేసిన వీరికి కేవలం 7 రోజులకు మాత్రమే వేతనం చెల్లించారని,అయితే పని చేస్తున్న తాత్కాలిక పోస్టుల్లో మళ్లీ తాత్కాలిక ఉద్యోగులను నియమించవద్దని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నాయి. కావున గత నవంబర్ నుండి పని చేస్తున్న 937 టిచర్లను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ ఈ పోస్టులో కొత్తవారిని నియామకం నిబంధనలకు విరుద్ధము. సుప్రీంకోర్టు తీర్పుకు ప్రకారం పాత వారినే కొనసాగించాలని,వీరిని తొలగించి కొత్త వారిని నియమిస్తే సుప్రీంకోర్టు తీర్పును దిక్కరించడమే అవుతుందన్నారు.ఒకవైపు ముఖ్యమంత్రి గారు "మన ఊరు మన - బడి పథకం" కింద ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, విద్యా ప్రమాణాలు పెంచడానికి 7200 కోట్లు ప్రత్యేకంగా కేటాయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యా ప్రమాణాలు గల విద్య పేద వర్గాలకు ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు శ్రద్ధ తీసుకుంటునీటే విద్యా శాఖా అధికారులు టీచర్లను తొలగించుకుంటూ విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.మానవతా దృక్పథంతో పరిశీలించి విద్యార్థుల విద్యా బోధన కై నవంబర్ 2021 లో నియామకం చేయబడిన 937 మంది కుటుంబాలకు భద్రత కల్పిస్తూ ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టు ఉపాధ్యాయినిల మాదిరిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు.ఈ ముట్టడిలో లో గుజ్జ సత్యం, నీల వెంకటేష్, నాని ముదిరాజ్, బోల్క వెంకట్ యాదవ్ వేముల రామ కృష్ణ, ఎమ్. పృథ్వీ గౌడ్, , మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రాలు వెంటనే తెరవాలి

## వైఎస్సార్ టిపి పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల

**ప్రజా తపన ,హైదరాబాద్**

రైతులకు జరిగిన పంట నష్టంపై వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 23 జిల్లాల్లో పంట నష్టం జరిగింది. వరి, మొక్కజొన్న పంటలు , మామిడి తోటలు నష్టం జరిగింది. మార్చి-ఏప్రిల్లో పడిన వానలకు దాదాపు 10 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. మహబూబాబాద్, ఖమ్మం, జనగాంలో మూడు రోజులపాటు పంటనష్టంపై వివరాల కోసం పర్యటన చేసాం. అప్పులు చేసి 30-40 వేలు పెట్టుబడి పెడితే పంటలు ధ్వంసమయ్యాయని రైతులు చెప్తున్నారు. రాబడి అప్పు తీర్చడానికి కూడా సరిపోవని రైతులు చెప్పుకొని బాధపడుతున్నారు. రైతులకు ముల్లు గుచ్చుకుంటే నా పంటితో తీస్తానని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు ఏం చేస్తున్నాడు? ఇది కిసాన్ సర్కార్ అని డబ్బాలు కొట్టుకంటున్న కేసీఆర్ రాష్ట్రంలో రైతులకు ఏం సమాధానం చెప్తారు? మార్చి నెలలో పంట నష్టం జరిగితే వాళ్లను కూడా ఆదుకోలేదని అన్నారు.
మార్చిలో ఖమ్మం, వరంగల్ , కరీంనగర్ జిల్లాలలో పంట నష్టం జరిగిందని కేసీఆర్ గాలి మోటార్ లో తిరిగి గాలి మాటలు చెప్పాడు. 2 లక్షల 34 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రతి రైతుకు ఎకరాకు 10 వేల చొప్పున పరిహారం ఇస్తామన్నారు. సాయంత్రం ఇంటికి పోయేలోపు డబ్బులు విడుదల అవుతాయన్నారు. కేసీఆర్ ఇంకా ఇంటికి పోలేదా? 2 లక్షల 34 వేల ఎకరాలకు 234 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని చేయకపోగా ఇప్పుడు మాట మారుస్తూ లక్షా 51 వేల ఎకరాల్లో మాత్రమే పంట నష్టం జరిగిందని మాట్లాడుతున్నారు. ఏప్రిల్ లో పడిన వానలకు మళ్లీ లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగింది.
ఏప్రిల్ లో 9 లక్షల 60 వేల ఎకరాలకు పంట నష్టం జరిగిందని ఒక అంచనా అయితే కేసీఆర్ లెక్కన ఎకరానికి 10 వేల చొప్పున 960 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాలి. రైతుల దగ్గరికి ఒక్క అధికారి కానీ, ఎమ్మెల్యే కానీ వచ్చింది లేదు, చూసింది లేదు. పంట నష్టం ఇస్తారనే భరోసా మాకు ఎక్కడిది అని రైతులు వాపోతున్నారు. మార్చిలో జరిగిన పంట నష్టంపై అధికారులు సరైన వివరాలు తీసుకోలేదని రైతులు చెబుతున్నారు. 5 ఎకరాల్లో పంటనష్టపోతే ఒక ఎకరం రాసుకున్నరని తెలిపారు. అలా తప్పుగా రాసుకొని 2 లక్షల 34 వేల ఎకరాలు అని చెప్పి మళ్లీ అది కూడా కాదని లక్షా 51 వేల ఎకరాలే అని చెప్తున్న వారు ఏప్రిల్ లో నష్టపోయిన రైతులను ఆదుకుంటారని ఎలా నమ్మడం? అసలు కేసీఆర్ ఏ రోజైనా రైతులను ఆదుకున్నారా? రైతులకు మునుపటిలా ఇన్ పుట్ సబ్సిడీ లేదు, ఎరువుల మీద సబ్సిడీ లేదు, విత్తనాల మీద సబ్సిడీ లేదు దిక్కుమాలిన కేసీఆర్ పాలనలో పంట బీమా కూడా లేదని అన్నారు. ఈ 9 సంవత్సరాలలో కేసీఆర్ ఒక్క రైతుకైనా, ఒక్క రూపాయైనా పంట నష్టపరిహారం ఇచ్చారా? ప్రతి సంవత్సరం వెయ్యి నుంచి 1500 కోట్ల పంట నష్టం జరిగింది. రైతులు తొమ్మిదేల్లలో 14 వేల కోట్ల రూపాయలు నష్టపోతే కేసీఆర్ ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? మేం పంట నష్టం తెలుసుకోవడానికి చేసిన పర్యటనలో రైతులు నష్టపోయిన పంటను ట్రక్కులో కేసీఆర్ కు బహుమతిగా పంపిస్తున్నాం. రైతులు తమ భార్యల పుస్తెలు తాకట్టుపెట్టి పంట పండిస్తే వచ్చిన ఫలితం ఇది. కేసీఆర్ వెళ్లని సచివాలయానికి 1600 కోట్లతో ఖర్చు పెట్టి కట్టుకున్నాడు. రైతులు నష్టపోయిన ఈ పంటను సచివాలయం ముందో, ప్రగతి భవన్ ముందో, ఫాం హౌజ్ ముందో పెట్టుకొని నాలుగైదు రోజులు చూస్తే అయినా కేసీఆర్ కు రైతులకు సాయం చేయాలన్న వస్తుందేమో. తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతులు పంపిస్తున్న బహుమతి ఇది. కేసీఆర్ ఫాం హౌజ్ మత్తు వీడాలి. కేసీఆర్ కు మాత్రమే పునర్నిర్మాణం అయింది.. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కరప్షన్ల చంద్రశేఖర్ రావు అయ్యాడు. రబ్బరు చెప్పులతో స్కూటర్ పై తిరిగే కేసీఆర్.. ఇప్పుడు పార్టీ అకౌంట్ లోనే 1250 కోట్ల రూపాయలున్నాయని అన్నారు. ఏ డబ్బులు లేని వీళ్లు జాతీయ పార్టీలు పెడుతున్నారు. ఎవరికైంది బంగారు తెలంగాణ? కేసీఆర్ , కేసీఆర్ కుటుంబానికి అయింది. ఎన్నికలకు కేసీఆర్ ను అధ్యక్షుడిని చేస్తే అన్ని పార్టీలకు అన్ని ఎన్నికలకు సంబంధించిన ఖర్చంతా ఈయనే పెట్టుకంటాడట.. ఎక్కడి నుంచి వచ్చాయి డబ్బులని ప్రశ్నించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, సచివాలయం, మిషన్ కాకతీయ మీ మ్యానిఫెస్టోలో ఉందా? మీ మ్యానిఫెస్టోలో లేని దానిపై లక్షల కోట్లు ఎందుకు ఖర్చు పెట్టారు? రుణమాఫీచేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారు, ఇంటికో ఉద్యోగమిస్తామన్నారు, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లని, నిరుద్యోగ భృతి, 57 ఏళ్లకే పెన్షన్, ఉచిత ఎరువులు, సున్నా వడ్డీకే రుణాలు, కేజీ టూ పీజీ ఉచిత విద్య అని చెప్పారు. 30 లక్షల మందికి ఇల్లులు లేవని తెలంగాణ వచ్చాక సర్వేలో తేలిన విషయం. ఎంతమందికి ఇచ్చారు? 4 లక్షల కోట్ల అప్పు చేసి కూడా మ్యానిఫెస్టో లో పెట్టిన వాటికి , సంక్షేమ పథకాలకు ఖర్చు పెట్టలేదు. - ప్రాజెక్టుల పేర్లు చెప్పి కమీషన్లు తీసుకున్నారు. సంక్షేమ పథకాలకు కమీషన్లు రావనే ప్రాజెక్టులు పట్టుకున్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, సచివాలయం ఎవరడిగారు? ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలన్న ఇంగీతం ఉందా మీకు? 9 లక్షల 60 వేల ఎకారల్లో పంట నష్టం జరిగితే కేసీఆర్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రైతులకు ఎకరాకు కనీసం 20 వేలు చెల్లించాలని వైయస్ఆర్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుంది. 30 శాతం ఐకేపీ కేంద్రాలు కూడా తెరవలేదని ఆమె అన్నారు.
కొనుగోళ్లు వెంటనే వేగం చేయండి.. రైతులకు మిల్లర్లు కనీస మర్యాద ఇవ్వడం లేదు.. తాలు , తేమ, తరుగు పేరుతో 10 కిలోలు కోత పెడుతున్నారు. కేసీఆర్ మిల్లర్ల కోసం పని చేస్తున్నారా? రైతుల కోసం పని చేస్తున్నారా? ఐకేపీ సెంటర్లు తెరిచి వడ్లు కొనాలని, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# కొడుకు కాదు కాలయముడు

**విజయవాడ** :

తాగుడికి పెన్షన్ డబ్బులివ్వలేదని వృద్ధ తల్లిని కర్రతో కొట్టి చంపాడో కర్కశ కొడుకు. వయసైపోయిన తల్లికి తోడుండాల్సింది పోయి కలయముడై కాటికి పంపాడు.. 15 ఏళ్ల క్రితం కన్నా తండ్రిని సైతం ఇలానే కడతేర్చిన కాసాయి కొడుకు ఇప్పుడు కన్న తల్లిని కూడా కొట్టి చంపాడు. ఈ దారుణ ఘటన ఎన్టీఆర్ జిల్లాలో చోటు చేసుకుంది.ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం చింతల నర్వ శివారు చెన్నవరం గ్రామంలో ఈ దారుణ ఘటనా చోటు చేసుకుంది. తాగుడుకు బానిసైన కొడుకు విచక్షణ రహితంగా తల్లి తండ్రులను చంపి పొట్టన పెట్టుకున్నాడు. కనిపెంచినా తల్లి తండ్రులనే హతమార్చి హంతకుడయ్యాడు. డబ్బు కోసం తల్లిని అతి దారుణంగా హతమార్చటంతో గ్రామంలో విషాదా ఛాయలు అలుముకున్నాయి. సమాజంలో డబ్బు కోసం విలువలు బంధాలు కూడా మంట కలసిపోతున్నాయంటానికి ఇలాంటి సంఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మరీదు వెంకమ్మ 70 ఏళ్ళ వయస్సు దిగువ మధ్యతరగతి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడదు. ఒక కొడుకు ఇద్దరు కూతుర్లు.. రెక్కలు కష్టంతో పిల్లల్ని పెద్ద చేసింది. కూతుర్లు పెళ్ళై అత్తారింటికి వెళ్ళగా కొడుక్కు మరీదు వెంకటేశ్వర్లు మాత్రం పెళ్ళై పిల్లలున్నా తల్లి తండ్రుల పాలిట కలయముడిగా మారాడు. కన్న తల్లి తప్పాక ఇంట్లోనే పెట్టుకుని కాలం నెట్టుకొస్తోంది. నిన్న ఒకటొ తేదీ కావటంతో పెన్షన్ డబ్బులు వస్తాయి అని ఇంటికొచ్చిన కొడుకు తల్లితో డబ్బులు కావాలని దెబ్బలాడి ఇవ్వకపోవటంతో రాత్రి పదిన్నర సమయంలో కర్రతో కిరాతకంగా కొట్టి చంపాడు.

ప్రజాతపన
prajathapana.com

# దోస్తి..దిశగా అడుగులు

**విజయవాడ :**

ఏపీ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇటీవల వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు... ప్రతిపక్ష టీడీపీ దూకుడు పెంచింది. అధికార వైసీపీపై ఓ రేంజ్ లోనే స్వరం పెంచుతోంది. ఓవైపు లోకేశ్ పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తుంటే... పార్టీ అధినేత చంద్రబాబు కూడా నేతలతో సమీక్షలు చేస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా జగన్ ను ఓడించాలన్న కసితో ముందుకెళ్తున్నారు. ఇదే సమయంలో అధికార పార్టీ కూడా వినూత్న కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తోంది. మరోసారి జగనన్న ప్రభుత్వమే అంటూ ఆ పార్టీ నేతలు ధీమాగా చెబుతున్నారు. వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో... ప్రతిపక్ష పార్టీలు పక్కగా పావులు కదిపే పనిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబుతో పవన్ కల్యాణ్ మరోసారి భేటీ అయ్యారు. తాజా రాజాకీయ పరిణామాలపై చర్చించారు. వీరిద్దరి భేటీ కాస్త... టాక్ ఆఫ్ ది ఆంధ్రాగా మారింది.ఏపీలో వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వబోమని చెబుతున్న పవన్... ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. గత కొద్దిరోజులుగా టీడీపీతో పొత్తు పెట్టుకోవడం ఖాయమే అన్నట్లు వార్తలు వచ్చాయి. కానీ అనూహ్యంగా కాస్త సైలెంట్ అయిన పవన్... బీజేపీ నేతలతో సంప్రదింపులు జరిపారు. విశాఖ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీతో కూడా భేటీ అయ్యారు. ఇటీవలే ఢిల్లీ వెళ్లి కూడా బీజేపీ అగ్రనాయకత్వంతో చర్చలు జరిపారు. ఈ పరిణామాలపై పలువురు టీడీపీ నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన తమతో కలవకుండా బీజేపీ నేతలు ఒత్తిడి తీసుకుస్తున్నారంటూ మాట్లాడారు. బీజేపీ - వైసీపీ ఒకటే అంటూ విమర్శలు గుప్పించారు. దీనిపై పలువురు బీజేపీ నేతలు స్పందిస్తూ... వచ్చే ఎన్నికల్లో జనసేనతో పొత్తు ఉంటుందని... రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావటమే తమ లక్ష్యమని చెప్పారు. ఇలా రాజకీయం సాగుతున్న నేపథ్యంలో... టీడీపీ, జనసేన మధ్య పొత్తు ఉండకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమమయ్యాయి. సీన్ కట్ చేస్తే.... జనసేన అధినేత పవన్ కల్యాణ్ హైదరాబాద్ వేదికగా చంద్రబాబుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై గంటరన్నపాటు చర్చించారు. ఫలితంగా మరోసారి టీడీపీ - జనసేన పొత్తు అంశం చర్చనీయాంశంగా మారింది.పవన్ - చంద్రబాబు భేటీ కావటం మూడోసారి. 2019 ఎన్నికల తర్వాత మొదటి సమావేశం 2022 అక్టోబరు 18న విజయవాడలో జరిగింది. పవన్ బస చేసిన హోటల్‌కు వెళ్లిన చంద్రబాబు.. ఆయనతో భేటీ అయ్యారు. జగన్ ప్రభుత్వ అరాచకాలపై కలసి పోరాడాలని నిర్ణయించారు. ఉమ్మడిగా మీడియా సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత కుప్పంలో చంద్రబాబు పర్యటనను ప్రభుత్వం, పోలీసులు అడ్డుకోవడంతో... హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి జనసేన అధినేత పవన్ సంఘీభావం తెలిపారు. 2023 జనవరి 8న వారి భేటీ జరిగింది. ప్రభుత్వం ఉమ్మడి పోరాటం దిశగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఆ సమావేశంలో నిర్ణయించారు. యర్రగొండపాలెంలో చంద్రబాబును అడ్డుకోవటంపై కూడా పవన్ ఘాటుగా స్పందించారు. తాజాగా హైదరాబాద్ వేదికగా పవన్... మరోసారి చంద్రబాబుని కలవటంతో ఇరు పార్టీల మధ్య పొత్తు కుదిరే అవకాశం ఉందన్న వాదన బలపడుతోంది. వీరి భేటీని బీజేపీ ఎలా చూస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఓవైపు బీజేపీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్న పవన్... మరోవైపు చంద్రబాబుతో కూడా మంతనాలు చేస్తున్నారు. ఫలితంగా మూడు పార్టీలు మరోసారి కలిసే అవకాశం ఉంటుందా..? అన్న టాక్ వినిపిస్తోంది. దీనిపై ఇప్పుడిప్పుడే నేతల అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.ఇక రాబోయే రోజుల్లో చంద్రబాబు - పవన్ మధ్య మరిన్ని భేటీలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో పొత్తుపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది

# ఎంపీగారు...మీరెక్కడా...

**చిత్తూరు :**

తిరుపతి లోక్‌సభ స్థానం సగం చిత్తూరు జిల్లాలో, సగం నెల్లూరు జిల్లాలో ఉంది. 2019 ఎన్నికల్లో ఇక్కడ ఎంపీగా గెలిచిన బల్లి దుర్గాప్రసాద్ చనిపోవడంతో ఉప ఎన్నికలో సీఎం వైఎస్ జగన్ వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ గురుమూర్తి విజయం సాధించారు. వివాదరహితుడు, సౌమ్యుడు అన్న పేరున్నా.. సమస్యల పరిష్కారంలో మాత్రం వెనుకబడ్డారన్నది లోకల్ టాక్. దానికి తగ్గట్టు ఢిల్లీలో బాగానే కనిపిస్తున్నా ?నియోజకవర్గంలో మాత్రం అందుబాటులో ఉండటం లేదంటున్నారు. ఎంపీతో పనులుంటే ఎవర్ని సంప్రదించాలో కూడా అర్ధం కావడం లేదట స్థానికులకు. పార్టీలో ఇంటర్నల్ టాక్ కూడా అదేనటఎంపీ ఇంతవరకు తన పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించారా అన్నది కూడా డౌటేనని సొంత పార్టీ నేతలే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఈసారి కూడా గురుమూర్తే తిరుపతి వైసీపీ అభ్యర్థి కావచ్చన్న ప్రచారం ఓవైపు ఉన్నా? ఆయన వ్యవహారశైలి కారణంగా మార్పులకు అవకాశం లేకపోలేదన్న వాదన సైతం వినిపిస్తోంది. మరోవైపు గురుమూర్తి ఈసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉంటారనే చర్చ కూడా పార్టీలో జరుగుతోందట. ఆయనకూడా అసెంబ్లీ వైపే చూస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. తిరుపతి ఎంపీ పరిధిలో సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు రిజర్వ్ అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. ఈ మూడింటిలో ఎక్కడో ఒక చోటి నుంచి గురుమూర్తి పోటీ చేయాలనుకుంటున్నారట. అందుకే అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో తిరగకుండా వాటిమీదే దృష్టి పెట్టారని చెప్పుకుంటున్నారు. ఎంపీ లెక్కలకు అధిష్టానం ఆలోచనలు సరిపోతాయో లేదో చూడాలి.

# మానుసూన్ ప్లాన్ లో గ్రేటర్ టీమ్

**హైదరాబాద్ :**

అనుమతిలేకుండా సెల్లార్లు తవ్వి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం పెద్ద సమస్యగా మారింది. భారీ వర్షాలు పడినప్పుడు ఈ సెల్లర్ గుంతల్లో నీరు నిలిచిపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో సెల్లార్ గుంతల్లో పడి పలువురు మృతి చెందిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు హైదరాబాద్ నగరాన్ని వణికిస్తున్నాయి. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సెలార్లల్లో భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. వచ్చే వర్షాకాలంలో సిటీలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టింది. మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తుంది. వర్షం పడినప్పుడు రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా, లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ప్రత్యేక బృందాలు చర్యలు తీసుకుంటున్నారు.మాన్ సూన్ సన్నద్ధతలో భాగంగా భవనాల్లో సెల్లార్లపై జీహెచ్‌ఎంసీ దృష్టి సారించింది. అనుమతిలేని సెల్లార్ తవ్వకాలపై కొరడా ఝులిపించాలని జోనల్ అధికారులకు బల్దియా కమిషనర్ ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనాల్లో సెల్లార్ల తవ్వకాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. తగిన భద్రతా ప్రమాణాలు లేకపోయినా, నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లు తవ్వినా తక్షణమే నోటీసులు జారీ చేయాలని సూచించారు.నోటీసులకు స్పందిచకుంటే వెంటనే నిర్మాణాన్ని ఆపేసి అమనుమతులు రద్దు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. భవన నిర్మాణాల వద్ద సేఫ్టీ, ఆనుకొని ఉన్న బిల్డింగ్‌లపై ప్రభావం అంచనా వేయాలన్నారు. మాన్ సూన్ ప్రారంభం నుంచి ముగిసే వరకు ఎలాంటి కొత్త సెల్లార్లు తవ్వకానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.

# ప్రెస్టేజియస్ గా జగనన్నకు చెబుదాం

**కాకినాడ :**

ఆంధ్రప్రదేశ్‌లో మే 9న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. దీని కోసం 1902 హెల్ప్‌లైన్ నంబర్‌ను వినియోగంలోకి తీసుకు రావాలని నిర్ణయించారు. ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, జగనన్నకు చెబుదాం మే 9న ప్రారంభించనున్నట్లు సిఎం ప్రకటించారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు సమీక్షలు చేశామని సిఎం పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి తన పేరును కలిపారని, దానిని బట్టే ఈ కార్యక్రమానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఎంతో ఇట్టే అర్థం అవుతుందన్నారు.ఇప్పటికే స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, స్పందనకు మరింత మెరుగైన రూపమే జగనన్నకు చెబుదాం అన్నారు. నాణ్యమైన సేవలను ప్రజలకు అందించడమే జగనన్నకు చెబుదాం ఉద్దేశమన్నారు. ఇండివిడ్యువల్ గ్రీవెన్సెస్‌ను అత్యంత నాణ్యంగా పరిష్కరించడమే కార్యక్రమ ఉద్దేశం అన్నారు. హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి గ్రీవెన్స్ రిజిస్టర్ చేస్తే, దానిని అత్యంత నాణ్యతతో పరిష్కరించాలని సిఎం సూచించారు. సీఎంఓ, ప్రభుత్వ శాఖల అధిపతులు, జిల్లాలు, డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో మానిటరింగ్ యూనిట్లు ఉంటాయని తెలిపారు. ఈ యూనిట్లను కలెక్టర్లు తప్పనిసరిగా మానిటర్ చేయాలన్నారు.

గ్రీవెన్స్ పరిష్కారంలో క్వాలిటీని పెంచడం అన్నది ప్రధాన లక్ష్యం కావాలన్నారు. ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ల ద్వారా పర్యవేక్షణ చేస్తేనే అది సాధ్యపడుతుందని చెప్పారు. ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లను సీఎంఓ కూడా పర్యవేక్షిస్తుందన్నారు. హెల్ప్‌లైన్‌ద్వారా గ్రీవెన్స్ వస్తాయని, వాటిని నిర్దేశిత సమయంలోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తికి సంతృప్తి కలిగించడం అన్నది ముఖ్యమైన విషయం అన్నారు. వ్యక్తిగత ఫిర్యాదులు, కుటుంబం స్థాయిలో వచ్చే ఫిర్యాదులను నమోదు చేసిన తర్వాత వాటిని నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలన్నారు.ప్రభుత్వ సేవలు, పథకాలపై ఎంక్వైరీ చేస్తారని, ముఖ్యమంత్రి సందేశాలను నేరుగా చేరవేయడం అన్నది జగనన్నకు చెబుదాం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నేరుగా ప్రజలతో కనెక్ట్ అయి ఉంటారని, వారి ఫిర్యాదులను నేరుగా తెలియచేయ వచ్చున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం ఫిర్యాదులను నిర్దేశిత సమయంలోగా పరిష్కారం అయ్యేలా చూస్తుందన్నారు.ఐవీఆర్ఎస్, ఎస్ఎంఎస్ ల ద్వారా తాము చెప్పిన సమస్యల పరిష్కారంపై ప్రజలకు రెగ్యులర్ అప్‌డేట్స్ అందుతాయన్నారు. హెల్ప్‌లైన్ ద్వారా సమస్యల పరిష్కారంపై అర్జీదారులనుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటుందని, గ్రామ, వార్డు సచివాలయాల్లో వాలంటీర్లు ప్రతి ఇంటినీ సందర్శించి 1902 హెల్ప్‌లైన్ గురించి అవగాహన కల్పిస్తారన్నారు. హెల్ప్‌లైన్‌ను ప్రజలు అంతా వినియోగించుకునేలా వారిని మరింతగా ప్రోత్సహిస్తారని తెలిపారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమల్లో మూడు కీలక యంత్రాంగాల ఉంటాయని, సీఎం కార్యాలయం నుంచి మండల కార్యాలయాల వరకూ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు ఉంటాయన్నారు. ప్రతి జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారులు ప్రత్యేకాధికారులుగా ఉంటారని తెలిపారు. క్రమం తప్పకుండా ఆయా జిల్లాలను వీరు సందర్శించి పర్యవేక్షిస్తారన్నారు. ప్రతి 15 రోజులకోసారి సంబంధిత జిల్లాలను పర్యవేక్షిస్తారని, కలెక్టర్లతో కలిపి? జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలును పర్యవేక్షిస్తారన్నారు. సమస్యల పరిష్కారాల తీరును రాండమ్‌గా చెక్‌చేస్తారని, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ల పనితీరును పర్యవేక్షిస్తారన్నారు.ఎక్కడైనా సమస్య పరిష్కారం పట్ల సంతృప్తి లేకపోతే, దాన్ని తిరిగి ఓపెన్ చేస్తారన్నారు. ఎస్ఎంఎస్, ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా దాన్ని తిరిగి తెరుస్తారని, పరిష్కార తీరుపై పూర్తిస్థాయిలో సమీక్ష చేస్తారన్నారు. చీఫ్ సెక్రటరీ, సీఎంఓ, డీజీపీతో కలిసి రెగ్యులర్‌గా మానిటర్ చేస్తారని, ప్రతి 15 రోజులకోసారి పూర్తిస్థాయిలో సమీక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రిగారి పేరు పెట్టారంటే మొత్తం ప్రభుత్వం యంత్రాంగం పేరు పెట్టినట్టేనని సిఎం తెలిపారు.అధికారుల మీద ఆధారపడే ముఖ్యమంత్రి తన విధులను నిర్వహిస్తాడని, అధికారులు అంత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే? కార్యక్రమం సమర్థవంతంగా సాగుతున్నట్టే లెక్క అని చెప్పారు. ప్రజలకు నాణ్యంగా సేవలను అదించాలన్నదే దీని ఉద్దేశమన్నారు. జగనన్నకు చెబుదాం అమలుకు ప్రతి కలెక్టర్‌కు రూ.3 కోట్ల రూపాయలను తక్షణ నిధులుగా ప్రభుత్వం ఇస్తుందని, అవసరమైన చోట.. ఈ డబ్బును ఖర్చు చేయవచ్చున్నారు. వీటిని ఖర్చు చేసే అధికారం కలెక్టర్‌కు ఇస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో డెలవరీ మెకానిజం ఉంటుందన్నారు.గ్రామ స్థాయిలోని సచివాలయాలు, ఆర్బీకేలు, అంగన్‌వాడీలు, విలేజ్‌క్లినిక్స్.. అవన్నీకూడా సక్రమంగా పనిచేస్తున్నాయా? లేదా? అన్న అంశంపైన కూడా దృష్టిపెడతారని, ఇవి సక్రమంగా పనిచేస్తే? చాలావరకు సమస్యలు సమసిపోతాయన్నారు. ఈ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయడం అన్నది చాలా ముఖ్యమైన విషయమని సిఎం తెలిపారు.

# ముక్కజొన్న రైతులకు తీపి కబురు

**హైదరాబాద్ :**

మక్కజొన్న రైతులకు తీపి కబురు చెప్పింది తెలంగాణ సర్కార్. ఈ ఏడాది మక్కల కొనుగోళ్లకు సిద్ధమైంది. ఈ మేరకు యాసంగి మక్కల కొనుగోలుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మక్కల కొనుగోళ్లకు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన చోట వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ మేరకు మార్క్‌ఫెడ్ అధికారులు చర్యలు చేపట్టారు.ఈ యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా 6.50 లక్షల ఎకరాల్లో మక్కజొన్న సాగైంది. ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో అధిక విస్తీర్ణంలో రైతులు మక్కజొన్న సాగు చేశారు. దీని ప్రకారం 17.37 లక్షల టన్నుల మక్కలు ఉత్పత్తి అవుతాయని అధికారులు అంచనా వేశారు. ఓవైపు అకాల వర్షాలతో పంట నష్టపోయి దుఃఖంలో ఉన్న రైతుకు మార్కెట్లో మక్కల ధర పడిపోవడం ఆవేదన మిగిల్చింది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది.మక్కల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా కొనుగోలు చేయాలని నిర్ణయించింది. వాస్తవానికి నెలక్రితం మార్కెట్లో మక్కలకు భారీ డిమాండ్ ఏర్పడింది. క్వింటాలుకు రూ.1,962 ధర ఉండగా.. మార్కెట్లో మాత్రం క్వింటాలుకు రూ. 2,600 ధర పలికింది. కానీ ప్రస్తుతం భారీగా పడిపోయింది. మద్దతు ధర కన్నా తక్కువగా రూ.1,600 పలుకుతున్నది. ఓ వైపు వర్షాలతో నష్టం, మరోవైపు మక్కల ధర పడిపోవడంతో రైతులు పంటలను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారు. మక్కల కొనుగోలు ద్వారా భారీ ఆర్థిక నష్టం ఏర్పడుతున్నా.. రైతుల మేలు కోసం ప్రభుత్వమే మక్కలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది మరోవైపు రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 7100 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వరి కోతలు, ధాన్యం ఉత్పత్తికి అనుగుణంగా జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేశారు. ఇక అకాల వర్షాలతో భారీ స్థాయిలో పంట నష్టం వాటిల్లింది. పెద్ద ఎత్తున ధాన్యం తడిసిన నేపథ్యంలో? కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

# రజనీకాంత్‌ని టార్గెట్ చేసిన రోజా

**తిరుపతి :**

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా విచ్చేసిన రజనీకాంత్ టిడిపి అధినేత చంద్రబాబుపై ప్రశంసలు కురిపించటం రాజకీయ ప్రకంపనలు దారి తీసింది. ఐతే ఇది అధికార వైసిపికి ఏమాత్రం మింగుడుపడటంలేదట. చంద్రబాబు లాంటి వెన్నుపోటు దారుడికి మద్దతుగా మాట్లాడుతారా?

అంటూ మంత్రి రోజా, కొడాలి నాని, అంబటి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి లాంటి నేతలు ఓరెంజ్‌లో రజనీకాంత్‌పై ఫైర్ అయ్యారు. తీవ్ర స్థాయిలో తిట్లతో విరుచుకుపడ్డారు. ఇక సోషల్ మీడియాలోనూ రజనీకాంత్‌కు వ్యతిరేకంగా వైసిపి శ్రేణులు పోస్టుల పెడుతున్నారు.రజనీకాంత్‌పై చేసిన మాటల దాడులను ఏపీలోని చాలా జిల్లాల్లో ఎవరూ పట్టించుకోకుండానే ఉన్నారు. కాని చిత్తూరు జిల్లా వైసిపిలో మాత్రం ఇది హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ కేడర్‌తో పాటు జిల్లా పొలిటికల్ సర్కిల్స్‌లోనూ ఇప్పుడు ఇదే చర్చగా మారింది. రజనీకాంత్‌పై చేసిన విమర్శలు పార్టీపై ఎక్కడ ప్రభావం చూపుతాయోననే భయం పట్టుకుందట జిల్లా నేతలకు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో తమిళ ఓటర్లు ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు నేతలు. ఉమ్మడి చిత్తూరు జిల్లాది రాష్ట్ర రాజకీయాల్లోనే కీలక పాత్ర. ఈ జిల్లా నుంచి చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరు సిఎంగా పనిచేశారు. ఎప్పుడూ రాష్ట్ర రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా ఉంటుంది. చంద్రబాబు,పెద్దిరెడ్డి, రోజా, చెవిరెడ్డి, భూమన లాంటి నేతలు ఈ జిల్లా వారే. అయితే వీరందరిని అసెంబ్లీకి పంపటంలో తెలుగు ఓటర్లతో పాటు తమిళ ఓటర్ల పాత్ర అత్యంత కీలకం. ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో సగానికిపైగా తమిళ ఓటర్లదే హవా. ఎన్నికలప్పుడు తమిళ ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. నగరి, చిత్తూరు,కుప్పం,పలమనేరు, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతిలో తమిళ ఓటర్లు ప్రభావం ఉంటుంది. నగరి,చిత్తూరు నియోజకవర్గంలో రెండు లక్షల మంది ఓటర్లు ఉంటే వారిలో సగంమంది వరకు తమిళ ఓటర్లే ఉంటారు. గతంలో ఇక్కడ తమిళ పార్టీలైనా ఎఐడిఎంకె, డిఎమ్‌కె ఎన్నికల్లో పోటి చేశాయి.మంత్రి రోజా సొంత నియోజకవర్గమైన నగరిలో ఇదే చర్చగా మారిందట. అక్కడ రజనీకాంత్‌కు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అలాంటి చోట నుంచి గెలిచిన రోజా ఎందుకు రజనీకాంత్‌ను టార్గెట్‌గా చేశారనే చర్చ జోరుగా సాగుతోంది. గత రెండు ఎన్నికల్లోనూ తమిళ ఓటర్ల మద్దతుతునే స్వల్ప మెజారిటీతో గెలిచారు రోజా. అలాంటి ఓటర్లను దృష్టిలో పెట్టుకోకుండా విమర్శలు దాడి చేయడం నగరి పార్టీలో చర్చగా మారిందని టాక్. అలా మాట్లాడకుండా ఉంటే బాగుండేదని సొంత పార్టీ నేతలే బహిరంగంగా చర్చించుకున్నారట. రోజా సైతం అక్కడ తమిళ ఓటర్లతో తమిళంలోను మాట్లాడుతూ దగ్గర అయ్యారు. రోజా భర్త సెల్వమణి తమిళ వ్యక్తే. ఆయన తమిళనాడు డైరెక్టర్ల అసోసియేషన్ సెక్రటెరీగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అనవసరంగా రోజా రజనీకాంత్‌పై విమర్శలు చేశారంటున్నారు పార్టీ నేతలు. నియోజకవర్గంలో రజనీకాంత్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉందని తెలిసినా? ఎందుకు మాట్లాడారు?ఇప్పుడు తమిళ ఓటర్లను మచ్చిక చేసుకోవటం ఎలా అని తలలు పట్టుకుంటూన్నారట లోకల్ వైసిపి కేడర్. రోజా వ్యతిరేక వర్గం సైతం ఈ విషయంపై సీరియస్‌గానే ఉందని టాక్. రోజాతో పాటు బియ్యపు మధుసుధన్ రెడ్డి సైతం రజనీకాంత్‌పై ఓ రేంజ్‌లో రెచ్చిపోయారు. కాళహస్తిలోనూ తమిళ ఓటర్లు ఎక్కువే. దీంతో మంత్రి రోజా విమర్శలకు తోడు వైసిపి నేతల మాటల దాడులు జిల్లాలో ఎక్కువగా ఉంటుందని లెక్కలు వేసుకుంటున్నారట. తమిళ ఓటర్లకు తోడు కన్నడ ఓటర్లపైనా ఈ ప్రభావం ఉంటుందని టాక్ నడుస్తోంది. ఈ చర్చలు టిడిపి నేతల దృష్టికి వెళ్ళడంతో రోజా, నాని చేసిన వ్యాఖ్యలను తెలుగు తమ్ముళ్ళు ఫేస్‌బుక్‌తో పాటు వాట్సాప్ ద్వారా కావాలనే వైరల్ చేశారట.

# రిమ్స్ ఆర్కే నగర్ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్

**కడప**

జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్కే నగర్ కాలనీలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రిమ్స్ సి.ఐ కె.రామచంద్ర, ఎస్.ఐ నారాయణ, సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేసారు. తనిఖీల్లో రికార్డులు లేని 5 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని స్థానికులకు పోలీసులు సూచించారు.

మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాటుసారా ప్రభావిత ముదిరెడ్డి పల్లి తాండా లో కుడా పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు, సిబ్బంది జాయింట్ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలో అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ లలితా దేవి, ఎస్.ఐ గణ మద్దిలేటి, సిబ్బంది తనిఖీలు చేసారు. నాటుసారా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ప్రజా తపన
prajathapana.com

## తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

**విజయవాడ**

విదర్భ నుండి ఉత్తర తమిళనాడు వరకు తెలంగాణ,కర్ణాటక మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల సంస్థ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రైతులు, కూలీలు,గొర్రె కాపరులు జాగ్రత్తగా ఉండాలి. “పిడుగులు” పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఉండరాదని హెచ్చరించింది.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యా యత్నం

**నిజామాబాద్**



నిజామాబాద్ జిల్లా ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కలీం ఆత్మహత్యా యత్నం చేసాడు. సూపరింటెండెంట్ ఛాంబర్ ఎదుట బ్లేడ్ తో గొంతు కోసుకున్నాడు. ఘటనను గమనించిన తోటి సిబ్బంది వెంటనే ఆసుపత్రిలో చికిత్సకు తరలించారు. విధుల్లో నుంచి తొలగించడం తో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసాడు, పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ప్రతిష్టా మహోత్సవనికి విరాళం

**నాగర్ కర్నూల్**

కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండల కేంద్రంలో ప్రతిష్టిస్తున్న శ్రీముద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ప్రతిష్టా మహోత్సవనికి కమిటీ సభ్యుల విన్నపం మేరకు జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ ప్రతిష్టా మహోత్సవనికి 50000/-రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేసిన...కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ,ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాము యాదవ్ ,పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ నాయకులు అగ్నూర్ మోహన్ కుమార్ ,పెంట్లవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలిఫైడ్ టీచర్ల అందోళన

**గుంటూరు**

జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం వద్ద 1998 క్యాలిఫైడ్ టీచర్ల ధర్నా కొనసాగుతోంది. అర్హులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలంటూ వారంతా గుంటూరులో ఆందోళనలు కొనసాగి స్తునే ఉన్నారు. ఇప్పటికే కొంతమందికి ఉపాధ్యా యులుగా పోస్టింగ్స్ ఇవ్వగా మిగిలిన అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం డీఈవో కార్యాలయం వద్ద 98 క్యాలిఫైడ్ టీచర్లు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 5800 మంది అర్హత సాధించగా కేవలం 4వేల మందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు.

## ఎసిబి వలలో విద్యుత్ ఏఈ ప్రసాద్ బాబు

**మేడ్చల్**

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. బోడుప్పల్ విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ ప్రసాద్ బాబు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు చేసుకుంటున్న నవీన్ అనే కాంట్రాక్టర్ వద్ద ప్యానల్ బోర్డ్ కోసం పది వేలు లంచం ఏఈ ప్రసాద్ రావు ప్రసాద్ బాబు లంచం డిమాండ్ చేసారు. దాంతో నవీన్ ఏసీబీ అధికారులకు పిర్యాదు చేసాడు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు ఏసీబీ అధికారులు ఏఈ లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్నారు.

## బీజేపీ నేతల అందోళన..అరెస్టు

**హైదరాబాద్**

జిహెచ్ఎంసి వాటర్ బోర్డు అధికారుల మధ్య సమన్వయ లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నేతలు అరోపించారు. మంగళవారం నాడు వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని బీజేపీ నేతలు, కార్పోరేటర్లు, కార్యకర్తలు ముట్టించారు. నగరంలోని నాలాలలో పూడిక తీయడం లేదు తీసిన పూడికను తొలగించడం లేదు. వర్షాలకు అది మళ్ళీ నాలాల్లో పడిపోతుంది. అధికారుల సమన్వయ లోపంతో ప్రజాధనం వృధా అవుతుంది పబ్లిక్కు సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆరోపించారు. పోలీసులు ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులను కార్పొరేటర్లను అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.

## రఘునాధపురంలో భట్టీ పాదయాత్ర

**యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆలేరు నియోజకవర్గంలో రెండో రోజు మంగళవారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగింది. రఘునాధపురం గ్రామంలో నేత కార్మికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు భట్టి విక్రమార్క. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో చేతివృత్తులు ఘోరంగా దెబ్బతిన్నాయని, ఈ ప్రజల ఓట్లతో గద్దెనిక్కి వీరిని చిన్న చూపు చూస్తున్నారంటూ సీఎల్పీ నేత బట్టి మండిపడ్డారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం ని తప్పకుండా అన్ని చేతి గుర్తుకు పూర్తి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు

# కిడ్నీ రాకెట్ గుట్టు దొరికినట్టేనా

**విశాఖపట్టణం :**

సంచల నం సృష్టించిన విశాఖ కిడ్నీ రాకెట్ కేసును ఎట్టకేలకు విశాఖ పోలీసులు ఛేదించారు. కిడ్నీ మార్పిడి కేసులో ఓ డాక్టర్ సూత్రధారిగా వ్యవహరించారు. పేదల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా తీసుకుని దళారుల సాయంతో ఇద్దరు వైద్యులు ఈ కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేశారు. నార్ల వేంకటేశ్వరరావు అనే డాక్టర్ కీలకంగా వ్యవహరించారు. డాక్టర్ పరమేశ్వర రావుతోపాటు ఐదుగురు దళారులు కామరాజు, శ్రీను, శేఖర్, ఎలీనా, కొండమ్మలను పోలీసులు అరెస్ట్ చేశారు. పెందుర్తి శ్రీ తిరుమల ఆస్పత్రిలోనే బాధితులు వినయ్ కుమార్, వాసుపల్లి శ్రీనివాస్ రావుకు ఆపరేషన్ జరిగింది. ఈ వ్యవహారంలో కీలక సూత్రధారి నార్ల వేంకటేశ్వరరావు గతంలో శ్రద్ధ హాస్పిటల్‌లోనూ అక్రమంగా కిడ్నీ మార్పిడి చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మరింత మందిని అరెస్టు చేసే అవకాశముంది. పెందుర్తి వాంబే కాలనీకి చెందిన జి వినయ్ కుమార్‌కు కిడ్నీ దానం చేస్తే రూ.8.50 లక్షలు ఇస్తామని కొందరు ఆశ చూపారు. దానికి సంబంధించి వినయ్ కుమార్ క్లినికల్ పరీక్షలకు, ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్‌కు హాజరయ్యారు. అనంతరం అతనికి రూ.ఐదు లక్షలు ఇచ్చినట్టు చూపించి రూ.2.50 లక్షలు మాత్రమే చెల్లించి మోసం చేశారు. దీంతో బాధితుడు ఏప్రిల్ 26న పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కారు డ్రైవర్‌గా పని చేస్తున్న వినయ్ కుమార్‌తో వాంబే కాలనీకే చెందిన శ్రీను, అతని భార్య కొండమ్మ, కామరాజు, ఎలీనా పరిచయం పెంచుకున్నారు. వారంతా కిడ్నీ ఇవ్వడానికి ఒప్పించి మహరాణిపేటలో ఉంటున్న నార్ల వెంకటేశ్వరరావుకు పరిచయం చేశారు. ఈ క్రమంలోనే విజయ డయాగస్టిక్ సెంటర్‌లో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శేఖర్ తప్పుడు పత్రాలు సృష్టించాడు. క్లినికల్ టెస్టులు అక్కడ కొన్ని చేయించాడు. మిగిలిన వాటిని అపోలో ఆస్పత్రిలో చేయించారు. అనంతరం నార్ల వెంకటేశ్వరరావు అనుచరులు రమేష్, పవన్ గతేడాది సెప్టెంబర్, అక్టోబర్ మధ్య కాలంలో పెందుర్తి వద్ద ఉన్న తిరుమల నర్సింగ్ హోమ్‌లోని డాక్టర్ పరమేశ్వరరావును సంప్రదించారు. ఆస్పత్రిలోని రెండో అంతస్తులో ఉన్న ఆపరేషన్ గదిని రూ. 50 వేలకు, వార్డు రూమ్‌ను రూ.10 వేలకు అద్దెకు తీసుకుని అక్కడి సిసి కెమెరాలు పనిచేయకుండా చేశారు. తొలుత పరీక్షల అనంతరం కిడ్నీ ఇచ్చేందుకు విముఖత చూపుతూ హైదరాబాద్ వెళ్లిపోగా అతన్ని బెదిరించి బలవంతంగా విశాఖకు రప్పించారు. కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేశారు. విశాఖలో వెలుగు చూసిన ఈ వ్యవహారం పోలీసులు ఛేధిచినట్లుగా చెబుతున్నంత చిన్నది కాదని చాలా పెద్ద రాకెట్ ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఒకరిద్దర్ని అరెస్ట్ చేసి పోలీసులు కేసును పూర్తి చేశామంటున్నారు కానీ.. అసలు ఎంత మంది ఇలా బాధితులయ్యారన్న విషయాన్ని.. అసలు ముఠాను పట్టుకోలేదన్న విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

# తిరుమలలో హై అలెర్ట్...

**తిరుపతి :**

కలియుగదైవం కొలువైన తిరుమలలో ఉగ్రవాదులు చొరబడ్డారంటూ పోలీసులకు సమాచారం రావడం కలకలం రేపింది. ఓ గుర్తు తెలియని వ్యక్తి ఉగ్రవాదులు తిరుపతిలో సంచరిస్తున్నారని పోలీసులకు, టీటీడీకి మెయిల్ చేశాడు. ఆ వ్యక్తి మెయిల్ తో తిరుపతి అర్బన్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. పోలీస్ అధికారులు తిరుమల ఆలయంలో ప్రవేశించే అవకాశం ఉందని అనుమానించి.. టీటీడీ భద్రతాధికారులని అప్రమత్తం చేశారు. దాంతో తిరుమలలోభద్రతాధికారులు హై అలర్ట్ ప్రకటించారు.గత కొద్దీ రోజులుగా సులభ కార్మికుల సమ్మె కారణంగా పారిశు ధ్య కార్మికుల రూపంలో ఉగ్రవాదులు తిరుమలకీ వచ్చారన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. తిరుమలలోని అన్ని ప్రాంతాలోని సిసి కెమెరా పుటేజీని పోలీసులు, భద్రతా సిబ్బంది పరిశీలిం చారు. బస్సులు, జన సంచారం, రద్దీ ఉన్న ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని భక్తులకు, స్థానికులకు పోలీసులు సూచించారు. అయితే ఉగ్రవాదుల చొరబాటుని పోలీస్ యంత్రాంగం అధికారికంగా దృవీకరించలేదు. తిరుమలలో భక్త సంచారం వుండే ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు..తిరుమలలో ఉగ్రవాదుల చొరబాటు ప్రచారంపై తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఉగ్రవాదులు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తి నుంచి పోలీసులకు మెయిల్ వచ్చిందని తెలిపారు. పోలీసులు, భద్రతా సిబ్బంది అప్రమత్తమై తనిఖీలు చేశామని, చివరికి అది ఫేక్ మెయిల్ అని తేలినట్లు వెల్లడించారు. భక్తులు ఇలాంటి అసత్య ప్రచారాలు నమ్మకండి. తిరుమలలో ఎలాంటి ఉగ్రవాద కదలికలు లేవు. తిరుమలలో భద్రత పటిష్ఠం గా ఉందన్నారు. తిరుమల కొండపై శ్రీవారి ఆలయానికి కూత వేటు దూరంలో కత్తులతో దాడి జరగడం తీవ్ర కలకలం రేపుతుంది. శ్రీవారి ఆలయానికి కూతవేటు దూరంలోని హెచ్.టి కాంప్లెక్స్ వద్ద భక్తులు చూస్తుండగానే, సినిమాలోని ఘటనని తలపించే విదంగా కొందరు వ్యక్తులు నడి రోడ్డుపై కత్తులతో వీరంగం సృష్టించారు. గతంలో అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న పాత నేరస్థుడైన సతీష్ తో సహా ఏడుగురు వ్యక్తులు పద్మనాభం అన్నే వ్యక్తి పై కత్తులతో దాడి చేయగా, వీరి నుంచి తప్పించుకున్నే క్రమంలో పద్మనాభం భయపడి పోలీస్ కాంప్లెక్స్ లోకి పరుగులు తీశాడు.సతీష్ బ్యాచ్ చేసిన ఈ కత్తి దాడిలో బాధితుడు పద్మనాభం చేతి, వీపుపై తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అతని అశ్విని ఆస్పత్రికి తరలించారు. పోలీస్ స్టేషన్ కి కూత వేటు దూరంలోనే ఈ ఘటన చోటు చేసుకుంది. ఇంత జరుగుతున్న పోలీసులు పట్టించుకపోక పోవడంతో దాడి చేసిన నిందితులు పరారయ్యారని స్థానికులు చెబుతున్నారు. దాడి ఘటనని సీసీటీవీ ఫుటేజ్ ద్వారా పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హిందువుల పరమ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల కొండపై శ్రీవారి ఆలయానికి అత్యంత సమీపంలో పోలీస్ స్టేషన్ కి కూత వేటు దూరంలో ఒకరిపై కత్తులతో దాడి ఘటన జరగడం తిరుమల భద్రతలోని డొల్లతనాని బట్టబయలు చేసింది. ఈ ఘటనని చూసిన భక్తులు ఎప్పుడు, ఎక్కడ నుంచి ఎవరైనా దాడి చేస్తే రక్షణ ఉంటుందా లేదా అని తిరుమలలో హాట్ టాపిక్ అవుతోంది

# గులాబీ గూటికి సోమేశ్ కుమార్

**హైదరాబాద్ :**



తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ వీఆర్ఎస్‌కు ఆమోదం లభించింది. ఈ ఏడాది చివరి వరకు పదవీ కాలం ఉన్నా సోమేష్ కుమార్ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పదవీ విరమణ చేశారు. తెలంగాణ నుంచి రిలీవ్ అయిన తర్వాత ఏపీలో విధుల్లో చేరిన సోమేష్ కుమార్‌కు తగిన బాధ్యతలు అప్పగించక పోవడంతో స్వచ్ఛంధ పదవీ విరమణకు దరఖాస్తు చేశారు.తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ స్వచ్ఛంద పదవీ విరమణకు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ అనుమతి ఇచ్చింది. విఆర్ఎస్ కోసం సోమేష్ దరఖాస్తుకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. సోమేశ్ కుమార్ త్వరలోనే బీఆర్ఎస్ లో చేరబోతున్నారని, లేదా ప్రభుత్వ సలహాదారు పదవి పొందే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.బిహార్‌కు చెందిన సోమేశ్ కుమార్ 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించినా సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ - క్యాట్ ఉత్తర్వులతో తెలంగాణలోనే ఆయన కొనసాగారు. తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేశారు.క్యాట్ ఉత్తర్వులను తెలంగాణ హైకోర్టులో డీవోపీటీ సవాల్ చేసింది. ఈ వ్యవహారంపై విచారణ తర్వాత కొద్ది నెలల క్రితం తెలంగాణ హైకోర్టు ఆయన్ను తక్షణం ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేసే అవకాశం కూడా లేక పోవడంతో సోమేష్ కుమార్ ఏపీ జీఏడీలో రిపోర్టు చేశారు.తెలంగాణ నుంచి రిలీవ్ అయిన సోమేష్‌కు ఏపీ ప్రభుత్వం ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. దీనికి ఏపీ ముఖ్యమంత్రి జగన్ కూడా ఆమోదముద్ర వేశారు. సోమేశ్ దరఖాస్తును తాజాగా డీవోపీటీ అంగీకరించింది. సోమేష్ పదవీ విరమణకు అమోదం లభించడంతో ఆయన రాజకీయాల్లోకి వస్తున్నారనే ప్రచారం మొదలైంది.ఇటీవల తెలంగాణ సీఎం కేసీఆర్ ఔరంగాబాద్ లో నిర్వహించిన బీఆర్ఎస్ సభలో సోమేశ్ ప్రత్యక్షమవ్వడం ఈ ఊహాగా?నాలకు ఊతం ఇచ్చింది. వేదికపై ఉన్న సోమేష్ గురించి కేసీఆర్ ప్రత్యేకంగా ప్రస్తావించడంతో సోమేష్ పొలిటికల్ ఎంట్రీ ఖాయమేని ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా సోమేశ్‌ను నియమిస్తారన్న ప్రచారం కూడా సాగుతోంది.

## ఈ నెల 4 న శ్రీనివాస్ కళ్యాణం

**భద్రాద్రి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నాగినేనుప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరుగునున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల4వ తేదీ గురువారం రోజున సాయంత్రం 6 గంటలకు స్వామి వారి కళ్యాణ వేడుక జరగనుంది. సాంప్రదాయ బద్ధంగా టిటిడి రిత్వికల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా తిరుకళ్యాణం నిర్వహించనున్ఆరు. ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమంలో అనంతరం సాయంత్రం స్వామివారి కళ్యాణ వేడుక జరుగుతుంది. సుమారు15 వేల మంది భక్తులు హాజరుకానున్నాట్లు నిర్వహికులు అంచనా వేస్తున్నారు.

## నీటిగుంతలో పడి ఆరేళ్ల బాలుడు మృతి

**హైదరాబాద్ :**

నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నెం.45లో విషాదం చోటుచేసుకుంది. నీటిగుంతలో పడి ఆరేళ్ల బాలుడు మృతి చెందాడు. బాలుడు మృతితో కుటుంబీకులు, బంధువులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. ఈ ఘటనతో ఆ ప్రదేశంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.కాగా అప్పట్లో హైదరాబాద్‌లోని కళాసిగూడలో మౌనిక అనే చిన్నారి నాలాలో పడి మృతిచెందింది. మరలా ఈ ఘటన చోటుచేసుకోవడంతో జనాలు భయాందోళనకు గురవుతున్నారు. పిల్లలను బయటకు పంపించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుంటున్నారు. ఎక్కడా అడుగువేస్తే గుంతలో పడతామో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షాలు కురుసినప్పుడల్లా ఇలాంటి ఘటనలు జరుగుతునే వున్నాయి. ఈ ఘటనలను దృష్టిలో పెట్టుకుని రోడ్ల విషయంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గోపవరంలో ఉద్రిక్తత

**కైకలూరు**

కైకలూరు మండలం గోపవరం గ్రామంలో పంట భూమి 14 ఎకరాల చేపల చెరువు అక్రమ తవ్వకాన్ని సరిహద్దు రైతులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే గోపవరం గ్రామంలో బడ రైతు మాజీ ఎంపీపీ కోళ్ల అప్పారావు, తనకి ఉన్న 14 ఎకరాలని భూమిని చేపల చెరువుగా తవ్వకాలు ప్రారంభించారు, ఈ విషయం తెలుసుకున్న సరిహద్దు రైతులు, తవ్వకాలు నిలుపుదల చేయాలని అక్కడ ఆందోళన చేశారు, ఈ చెరువు తవ్వకం వల్ల పక్కనున్న మా పంట భూములు దెబ్బతింటాయి, ఇక్కడ వరి పంట భూములు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పంట పండే పరిస్థితి లేకుండా పోతుందని రైతులు ఆవేదన చెందారు, ఈ ప్రాంతంలో ఎక్కువగా సన్న చిన్న కారు రైతులు ఉన్నారు అందరూ పేదవాళ్లే, ఈ చేపల చెరువు తవ్వకం వల్ల నిరుపేద రైతులు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది, ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు

## వందలాది కంపెనీలను తీసుకువచ్చి ఉపాధిని కల్పిస్తాను -కేఏపాల్ ప్రకటన

**విశాఖపట్నం**

విశాఖలోని స్టీల్ ప్లాంట్ జోలికి ఎవరొచ్చినా తగిన మూల్యం చెల్లించుకొక తప్పదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు.ఆ ప్లాం ట్ కు ఉన్న 20 వేల ఎకరాల భూమిలో ని 10 వేల ఎకరాల్లో తాను వందలాది కంపెనీలను తీసుకువస్తానని కేఏ పాల్ అన్నారు.దాదాపు 10 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పా రు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించవద్దని పోరాడు తున్న వారిలో 27 మంది కార్మికులను కలిశా నని కేఏ పాల్ అన్నారు.ఎట్టిపరిస్థితు ల్లోనూ ప్రైవేటీకరణ జరగ దని తెలిపారు. దాని అమ్మకానికి ప్రధాని మోదీ నిర్ణయా లు తీసుకుంటున్నారని, ఇక్కడ 20 వేల ఎకరాలతో రియల్ ఎస్టేట్ వ్యా పారం చేయాలని అనుకుంటున్నా రని అన్నారు.పార్టీలకు అతీతంగా పోరా టం చేస్తానని చెప్పారు.

## రాష్ట్రంలో జగనాసురుడి పాలన

**కాకినాడ**

రాష్ట్రంలో జగనాసురుడు పాలన కొనసాగుతోందని ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు. కాకినాడలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలన పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయని, ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పార్టీ తెలుగు యువత నగర అధ్యక్షులు చింతలపూడి రవి, నాయకులు చప్పిడి వెంకటేశ్వరరావు, సబ్బతి ఫణేశ్వరరావు, తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వెనకబడింది

**మదనపల్లె**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఎంత వెనకబడిందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం కార్యకర్తల పై ఉందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జి దొమ్మలపాటి రమేష్ పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

# తమిళనాట డీఎంకే ఫైల్స్ కలకలం

**చెన్నై:**

తమిళనాడు రాజకీయాల్లో సంచలనాలు చోటు చేసుకుంటున్నాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై డిఎంకే ఫైల్స్ పేరిట విడుదల చేస్తున్న డిఎంకే ప్రభుత్వం, స్టాలిన్ ఫ్యామిలీ అవినీతి కథలు నమ్మశక్యం కాని నిజాలను బయట పెడుతున్నాయి. స్టాలిన్, ఆయన కుటుంబ సభ్యులు అఫిడవిట్లలో పేర్కొన్న వివరాలను, అఫిడవిట్‌లో వెల్లడించని ఆస్తుల వివరాలను పోల్చుతూ అన్నామలై వీడియో విడుదల చేసి ప్రకంపనలు సృష్టించారు.లెక్కల్లో చూపని ఆస్తుల చిట్టాను అన్నామలై బట్టబయలు చేశారు. ఒక్క స్టాలిన్ ఆస్తులే కాదు.. డీఎంకే మంత్రుల ఆస్తులను కూడా వీడియోలో పూసగుచ్చినట్టు వివరించారు. తమిళనాడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న డీఎంకే నేతల చిట్టాను అన్నామలై విడుదల చేశారు. డీఎంకే ఫైల్స్ పేరుతో తమిళనాడు బీజేపీ విడుదల చేసిన ఈ జాబితాలో సీఎం స్టాలిన్ తో పాటు డీఎంకే నేతలు 1.34 లక్షల కోట్ల అవినీతికి పాల్పడినట్లు వెల్లడించారు అన్నామలై. డీఎంకే నేతల ఆస్తుల చిట్టాను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆ వీడియోలో ఇచ్చారు. అంతే కాదుముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిధి స్టాలిన్, అల్లుడు సబరీసన్.. ఒకే ఒక్క సంవత్సరంలో రూ.30 వేల కోట్లు సంపాదించారని, అన్నామలై ఆరోపించారు.అంతే కాదు, ముందు ముందు మరిన్నిఎపిసోడ్స్ విడుదల చేస్తామని అన్నమలై ప్రకటించారు. అన్నట్లుగానే సెకండ్ ఎపిసోడ్ కూడా విడుదలైంది. మరోవైపు.. ట్విటర్‌లోనూ తమిళనాడు బీజేపీ యాక్టివ్‌గా ప్రచారం చేస్తోంది. ట్విటర్‌లో డీఎంకే ఫైల్స్, అన్నామలై ట్రెండింగ్‌లో ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. అయితే బీజేపీ డీఎంకే ఫైల్స్‌పై తమిళనాడు అధికార పార్టీ కూడా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. డీఎంకే ఎంపీ ఆర్ఎస్ భారతి 'డీఎంకే ఫైల్స్ ఒక జోక్' అని కొట్టిపారేశారు. అయితే, మరో వారం పది రోజుల్లో మే 7 ద్వితీయ వార్షికోత్సవం జరుపుకుంటున్న స్టాలిన్ ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అయిపోయిందని,ఇక ముందు స్టాలిన్ ఇంటా బయటా సమస్యలను ఎదుర్కోక తప్పదని పరిశీలకులు అంటున్నారు. మరో వంక ముఖ్యమంత్రి స్టాలిన్' మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ కసరత్తు మొదలెట్టినట్లు తెలుస్తోంది. పదేళ్ళ తర్వాత పవర్ లోకి వచ్చి డిఎంకే ప్రభుత్వం రెండేళ్ళు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో మంత్రుల పనితీరును, సామర్థ్యాన్ని పరిశీలించిన సీఎం.. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతే గాక వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. ప్రభుత్వ పథకాల అమలు పరుగెత్తాలన్నా, శాఖల వారీగా పలు కార్యక్రమాలు ప్రజల వద్దకు చేరాలన్నా ఔత్సాహికులైన సమర్థవంతమైన మంత్రులు ఉండాలని సీఎం యోచిస్తున్నారు. ఆ ఎన్నికలను ఏ మాత్రం అలక్ష్యం చేసినా, ప్రతిపక్ష అన్నాడీఎంకేకు తగినన్ని సీట్లు వచ్చేందుకు అవకాశం కల్పించినా, మునుముందు తమ పార్టీ కష్టపడాల్సి ఉంటుందని సీఎం భావిస్తున్నారు.అందుకే ప్రతిపక్షం కోలుకునేందుకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేయడంతో పాటు అధికార యంత్రాంగాన్ని సమర్థవంతంగా వినియోగించి కింది స్థాయిలోనూ పార్టీని, ప్రభుత్వాన్ని బలోపేతం చేయగలిగే వ్యక్తులు మంత్రివర్గంలో ఉండాలని స్టాలిన్ యోచిస్తున్నారు. ఇందులో భాగంగా కొందరు సీనియర్ మంత్రులను తన టీం నుంచి తొలగించాలని సీఎం నిర్ణయించినట్లు సమాచారం. శాఖల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, సమర్థనీయంగా నిర్వహించలేకపోవడం, అధిష్ఠానాన్ని పట్టించుకో కపోవడం తదితరాలను దృష్టిలో పెట్టుకుని ఈ మార్పులు చేర్పులు వుండవచ్చని డీఎంకే వర్గాలు చెబుతున్నాయి.అయితే సీనియర్ మంత్రులను తొలిగించడం అంత ఈజీ వ్యవహారం కాదని ముఖ్యంగా అనేక సంక్షోభాలు చుట్టుముడుతున్న ప్రస్తుత పరిస్థితులలో సీనియర్లను తొలిగిస్తే అది కొరివితో తలగోక్కోవడమే అవుతుందని పరిశీలకులు అంటున్నారు.

# ఈ వారంలోనే ఇంటర్ రిజల్ట్స్

**హైదరాబాద్ :**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు ఒకేసారి ప్రారంభమయ్యాయి. మార్చి 15న పరీక్షలు స్టార్ట్స్ కాగా, ఏప్రిల్ 4వ తేదీన ముగిశాయి. అయితే ఏపీలో ఏప్రిల్ 26న ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. కానీ తెలంగాణలో ఇంకా విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఫలితాల కోసం ఎదురు చూసున్నారు. ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ సైతం గత నెలలోనే ముగిసింది. అయినా ఫలితాలు విడుదల చేయడానికి అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కావడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. తెలంగాణలో ఇంటర్ ఫలితాల జాప్యానికి కారణం టెక్నికల్ సమస్యలేనని తెలుస్తున్నది. గతేడాది టెక్నికల్ ప్రాబ్లమ్స్ కారణంగా చాలా మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. పలువురు ఆత్మహత్యలు సైతం చేసుకున్నారు. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు, సమస్యలు ఎదురుకాకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికే అధికారులు రిజల్ట్స్ కు సంబంధించిన ప్రాసెస్ ను పూర్తిచేసే పనిలో నిమగ్నమైనట్లు చెబుతున్నారు. ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకుని అంతా ఓకే అనుకున్నాకే ఫలితాలు విడుదల చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అధికారుల ప్రాసెసింగ్ సక్సెస్ అయ్యాక విద్యాశాఖ మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారు ఓకే చెబితే మరుక్షణమే రిజల్ట్స్ అనౌన్స్ చేయాలని భావిస్తున్నారు.తెలంగాణలో ఫస్టియర్, సెకండియర్ కలిపి మొత్తం 9,47,699 మంది ఇంటర్ స్టూడెంట్స్ పరీక్షలు రాశారు. జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను మొదట ఆన్ లైన్ పద్ధతిలో చేపట్టాలని భావించారు. ఇందుకు ఇంటర్ బోర్డు టెండర్లను సైతం ఆహ్వానించింది. కానీ బిడ్డింగ్ కు ఎవరూ ముందుకు రాకపోవడంతో అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఇది కూడా రిజల్ట్స్ ఆలస్యానికి కారణంగా తెలుస్తున్నది. అయితే మే 10వ తేదీలోపు ఎట్టి పరిస్థితుల్లో ఫలితాలు వెల్లడించాలని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. అన్నీ ఓకే అయితే మొదటి వారంలోనే రిజల్ట్స్ రిలీజ్ చేసే అవకాశమున్నది.

# కిడ్నీ బాధితులకు ఆర్థిక సహాయం

**విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లా ఏ. కొండూరు మండలంలోని 21 గ్రామాల్లో 300 మంది కిడ్నీ బాధితులకు నెల మందులకు ఒక్కొక్కరికి రూ.3 వేలు చొప్పున ఆర్థికసహాయం, పౌష్టికాహారాన్ని కేశినేని ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్ టీడీపీ నాయకుడు కేశినేని శివనాథ్(చిన్ని) పంపిణీ చేసారు.

కేశినేని చిన్ని మాట్లాడుతూ కేంద్ర మంత్రి ప్రహల్ద్ పటేల్ అమరావతి పర్యటన లో భాగంగా జల్ జీవల్ మిషన్ కింద సిలికాన్ న్ రహిత శుద్ధ జలాల ప్రాజెక్ట్ మంజురుకు సిద్ధంగా వుంది. రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద 25 శాతం గ్రాంట్ నిధులు కేటాయించటం లేదని జగన్ ప్రభుత్వం పై విమర్శలు చేసారు.

పార్టీలకు అతీతంగా కిడ్నీ వ్యాధి నిర్మూలన చేయాలి. ఏ. కొండూరు మండలం లో కిడ్నీ వ్యాధి పై అధ్యయనం చేయాలని ఐసిఎంఆర్ కు చంద్రబాబు నాయుడు గతంలో లేఖ రాసారు. కిడ్నీ వ్యాధి బాధితుల తో స్వయంగా మాట్లాడి చిన్ని వారి సమస్యలు తెలుసుకున్నారు.

టిడిపి అధికారంలోకి రాగానే కిడ్నీ వ్యాధి శాశ్వత పరిష్కారం చేసి ఏ. కొండూరు మండలానికి ఫెర్రీ నుండి కృష్ణ జలాలు అందిస్తాం. ఏ. కొండూరు మండలం లో కిడ్నీ వ్యాధి పై పరిశోధన చేసి వ్యాధి ప్రభలకుండా శ్వాసత పరిష్కారం చేస్తాం. కిడ్నీ వ్యాధి గ్రస్థులకు టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని కేశినేని చిన్ని అన్నారు.

ఈ చెక్కుల పంపిణి కార్యక్రమం తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శావల దేవదత్, ఏఎంజీ మాజీ చైర్మన్ అలవాలా రమేష్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. .

# నాలుగు నెలల్లో నిమ్స్ 50 కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు

**హైదరాబాద్ :**

కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం సాధ్యం కాని ఘనత సాధించి 50 మంది జీవితాల్లో నిమ్స్ వెలుగులు నింపింది. అరోగ్య శ్రీ ద్వారా పూర్తి ప్రభుత్వ సహకారంతో ఒక్కో పేషెంట్ కు రూ. 15 లక్షల విలువ చేసే వైద్యాన్ని ఉచితంగా అందించింది. ఈ నేపథ్యంలో నిమ్స్ వైద్యులను అభినందించిన ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు అభినందించారు. 'సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో ఖరీదైన వైద్యం పేదలకు చేరువైంది. తద్వారా ఎంతో మంది బాధితులకు పునర్జన్మ లభిస్తున్నది..' అని చెప్పారు.ఆరోగ్యశ్రీ ద్వారా ఈ ఏడాది గడిచిన నాలుగు నెలల్లో 50 మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసి నిమ్స్ ఆసుపత్రి ఈ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నది. ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ప్రభుత్వ సహకారంతో రోగికి రూ. 15 లక్షల విలువైన ఉచిత చికిత్సను ప్రభుత్వం అందిస్తున్నది. నిమ్స్ తో పాటు గాంధీ, ఉస్మానియాల్లో గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పాంక్రియాస్, చర్మం, కార్నియా, ఎముక కణజాలం, గుండె కవాటాలు, రక్త నాళాల మార్పిడి సర్జరీలను ప్రభుత్వం అరోగ్య శ్రీ కింద ఉచితంగా అందిస్తున్నది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి నిమ్స్ ఆసుపత్రి చరిత్రలో 862 కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు (522 లైవ్, 340 కాడవర్ కేసులు) జరిగాయి.2015 నుండి, ప్రతి సంవత్సరం సగటున 100 కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు జరిగాయి. గత ఏడాది 2022లో 93 మూత్రపిండ మార్పిడి ఆపరేషన్లు జరిగాయి. ఈ ఏడాది కేవలం నాలుగు నెలల్లోనే ఆరోగ్యశ్రీ కింద 50 మూత్రపిండ మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జీవన్‌ధన్ కార్యక్రమం ద్వారా చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న మూత్రపిండ మార్పిడి ఆపరేషన్‌ను అతి తక్కువ సమయంలో చేస్తున్నారు. నిమ్స్ యూరాలజీ వైద్యులు మూత్రపిండ మార్పిడి ఆపరేషన్లతో పాటు ఎటువంటి అంతరాయం లేకుండా ఇతర యూరాలజీ శస్త్రచికిత్సలను కొనసాగిస్తున్నారు. నిమ్స్ యూరాలజీ టీమ్ డాక్టర్ రాహుల్ దేవరాజ్, డాక్టర్ సి.హెచ్.రామ్ రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.విద్యా సాగర్, డాక్టర్ జి.రామచంద్రయ్య, డాక్టర్ జి.వి.చరణ్ కుమార్, డాక్టర్ ధీరజ్, డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ సునీల్, డాక్టర్ వినయ్, డాక్టర్ విష్ణు, డాక్టర్ జానకి, డాక్టర్ పవన్, డాక్టర్ హర్ష, డాక్టర్ పూవర్సన్, డాక్టర్ సూరజ్, డాక్టర్ షారుఖ్, డాక్టర్ అనంత్, అనస్తీషియా బృందం డాక్టర్ నిర్మల, డాక్టర్ ఇందిర, డాక్టర్ కిరణ్, డాక్టర్ షీబాని, నెఫ్రాలజీ బృందం డాక్టర్ టి. గంగాధర్, డాక్టర్ శ్రీభూషణ్ రాజు, డాక్టర్ జి.స్వర్ణలతలు ఇందుకు కృషి చేసిన వారిలో ఉన్నారు.అత్యంత ఖరీదైన వైద్యం పేదలకు చేరువయ్యిందని, తద్వారా అనేక మంది అవయవ మార్పిడి బాధితులకు పునర్జన్మ లభిస్తుందని హరీష్ రావు కొనియాడారు. 'గాంధీ ఆసుపత్రిలో రూ. 35 కోట్లతో ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ సెంటర్ ఏర్పాటు చేసుకుంటున్నాం. ఇది పూర్తయితే సేవలు మరింత విస్తృతం అవుతాయి. ఆర్గాన్ డొనేషన్‌లో తెలంగాణ దేశంలోనే నంబర్ 1 స్థానంలో ఉంది. అవయవదానం ప్రోత్సహించి, జీవన్ దాన్‌లో నమోదు చేసుకొని ఎదురు చూస్తున్న వారికి నిండైన జీవితం అందించాలని పిలుపునిస్తున్నాను..' అని పేర్కొన్నారు.

# మరణంలోనూ పరోపకారం..!

**మాజీ సింగరేణియన్ నేత్రాలు దానం చేసిన కుటుంబం**

**నేత్రాలు సేకరించిన సదాశయ ఫౌండేషన్**

**కమాన్ పూర్**

పెద్దపల్లి జిల్లా 8వ కాలనీలో నివసించే నూతి రాంనారాయణ(73)మాజి సింగరేణియన్ సోమవారం రాత్రి ఇంట్లో మృతి చెందాడు.సదాశయ చంద్రమౌళి కోరగా ఆయన నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకురాగా, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధిలు, లింగమూర్తి, చంద్రమౌళి, కవిత ఆనంత రాములు , టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి మాట్లాడుతూ, మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి, కుటుంబ సభ్యులు తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా నేత్రాలను దానం చేయడానికి ముందుకువచ్చిన భార్య సుశీల కొడుకులు చంద్రమౌళి -షర్మిల, కనకరాజు -సౌజన్య, సురేష్ కుమార్ -ఉష, కూతుర్లు నాగలక్ష్మి -మహేశ్వర్, సుదారాణి -కిరణ్ కుమార్ లకు ధన్యవాదములు తెలిపారు సేకరించిన నేత్రాలను హైదరాబాద్ లోని వాసన్ ఐ బ్యాంక్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. దానంఅనంతరం నేత్రదాతకు నివాళు లర్పించారు. నేత్రదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి,నూక రమేశ్,మారెల్లి రాజిరెడ్డి,భీష్మాచారి,చంద్రమౌళి కే.ఎస్.వాసు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్ లు అభినందించారు.

# అకాల వర్షం అపార నష్టం

**హైదరాబాద్ :**

రెక్కల కష్టం నీటిపాలవుతుంటే రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. చేతికొచ్చిన పంటను చూసుకొని మురిసిపోయిన రైతును.. వడగాళ్ల వాన కోలుకోలేని దెబ్బ తీసింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్ పరిధిలో తెల్లవారుజాము నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుంది. అకాల వర్షంతో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసిపోయింది. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిముద్దయింది. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ఆరపోసిన ధాన్యం వర్షార్పణం అవ్వటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో వర్షం తమను కోలుకోలేని దెబ్బ తీసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతలు మొదలు పెట్టినప్పటి నుండి వర్షాలు వెంటాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తీరా పంట చేతికి వచ్చి కొనుగోళ్లు జరుగుతున్న సమయంలో వర్షాలకు ధాన్యం తడిసిపోతుందని రైతులు బాధపడుతున్నారు. చేతికి వచ్చిన పంట కళ్ళముందే తడిసి పోతుంటే ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్నామని అన్నదాతలు కన్నీరు పెట్టకుంటున్నారు. అకాల వర్షాలతో ?తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇక మెదక్ జిల్లాలో వారం రోజులుగా ఉమ్మడి జిల్లాలో కురుస్తున్న వడళ్ల వానకు రైతులు ఆగమాగం అవుతున్నారు. ఆదివారం కూడా మెదక్, మర్కుక్ మండలాలతో పాటు పాపన్నపేట మండలం రామతీర్థం, ఉద్దాపూర్, ఆరెపల్లి,పాపన్నపేట,కుర్తివాడ, కుకునూర్‌పల్లి మండలంమంగోల్, కుకునూర్‌పల్లి, బొబ్బయిపల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం పడింది. ఈదురుగాలుతో రాళ్లు పడడంతో చేతికొచ్చిన వడ్లు పొలంలోనే రాలిపోయాయి.చాలాచోట్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వరితో పాటు మక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు కూడా దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లోని మామిడి కాయలు నేలరాలాయి. దుబ్బాక పట్టణంలో హబ్సపూర్ రోడ్డులో భారీ వృక్షం నేల కూలింది. రాకపోకలు నిలచిపోవడంతో పోలీసులు అక్కడికి చేరుకుని చెట్టును తొలగించే పనులు చేపట్టారు.



### శాపంగా మారుతున్న ఆలస్యం

కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారుతోంది. వారం, పది రోజుల కిందనే వరి కోతలు మొదలైనా.. చాలాచోట్ల సెంటర్లు ఓపెన్ చేయలేదు. దీంతో రైతులు వడ్లను సెంటర్ ఏర్పాటు చేసే ప్రదేశాలతో పాటు రోడ్లపై పెద్ద ఎత్తున రాశులు పోసి ఎదురుచూడాల్సి వస్తోంది. కానీ, నాలుగైదు రోజులుగా అకాల వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయి. నిర్వాహకులు టార్పాలిన్లు కూడా ఇవ్వడం లేదని, ఆరుగాలం కష్టం నీటిపాలవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ యాసంగి సీజన్?లో మెదక్ జిల్లాలో 1.98 లక్షల ఎకరాల్లో వరి పంట సాగవగా.. 4.43 లక్షల మెట్రిక్? టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అగ్రికల్చర్ అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పీఏసీఎస్, ఐకేపీ, మార్కెటింగ్? డిపార్ట్?మెంట్?ల ఆధ్వర్యంలో 402 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రైతులు వరికోతలు మొదలు పెట్టారు. హార్వెస్టర్లతో నూర్పిడి చేస్తుండటంతో వెంటవెంటనే కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తున్నారు. అయితే సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు ఇప్పటి వరకు ఐకేపీ ఆధ్వర్యంలో 22, పీఏసీఎస్?ఆధ్వర్యంలో 220 కలిపి 236 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఓపెన్ చేశారు. ఇందులోనూ చాలాచోట్ల వసతులు లేకపోవడంతో కాంటా పూర్తి స్థాయిలో జరగడంలేదు. ఇప్పటి వరకు 242 మంది రైతుల నుంచి 1843 మెట్రిక్? టన్నుల ధాన్యం మాత్రమే కొన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనేక సెంటర్ల వద్ద పెద్ద ఎత్తున ధాన్యం కుప్పలుగా పోసి రైతులు పడిగాపులు గాస్తున్నారు.గత మూడు, నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో దాదాపుగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మార్కెట్? యార్డుల్లో, కేంద్రాల వద్ద వడ్లు తడిసిపోయాయి. ఒక రోజు నానిన వడ్లు ఎండేలోపే మళ్లీ వాన పడుతోంది. దీంతో కొల్చారం మండలం నాయిని జలాల్?పూర్?, అప్పాజిపల్లి, రంగంపేట, చిన్నశంకరంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో వడ్లు నాని మొలకలు వచ్చాయి. తడిసిన వడ్లకు కొంటామని అధికారులు చెబుతున్నా.. పూర్తిస్థాయిలో గైడ్‌లైన్స్ రాకపోవడంతో వెనకడుగు వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. వాళ్లు కొనేలోగా పూర్తిగా మొలకెత్తేలాగా ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు.

# కార్మికుల సేవకు గుర్తింపుగానే శ్రమశక్తి అవార్డులు

**మంథని**

దేశానికి వెలుగులు నింపే సింగరేణి సంస్థ బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సేవకు గుర్తింపుగానే బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ శ్రమశక్తి అవార్డులు అందజేశారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.మంగళవారం మంథనిలోని రాజగృహాలో శ్రమశక్తి అవార్డు పొందిన ఆర్జీ -3 డివిజన్ టిబిగజీకెఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ సభ్యుడు ఎల్లంకి రామారావు లను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ మేడేను పురస్కరించుకుని సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి మల్లారెడ్డి నేతృత్వంలో కార్మికుల సేవకు గుర్తింపు ఇచ్చి సత్కారం చేయడం గొప్ప విషయమని, ఈసారి సింగరేణి సంస్థలో అవార్డుల పంట పండినట్లుగా బావిస్తున్నట్లు ఆయన అన్నారు. కార్మికుల సేవలను గుర్తించి అవార్డులు రావాడాన్ని ప్రతి కార్మికుడు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఇదే స్ఫూర్తితో అవార్డులు



పొందిన కార్మికులు మరింత పనిచేయాలని, అలాగే ప్రతి కార్మికుడు అవార్డు పొందాలనే ఆకాంక్షను పెంచుకుని ముందుకు సాగాలన్నారు. శ్రమశక్తి అవార్డులు బీఆర్ఎస్ ప్రభుత్వం, టీబీజీకేఎస్ నాయకులకు స్ఫూర్తిదాయమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్మికులు శ్రమశక్తి అవార్డు పొందేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, నాయకుడు ఇనుగంటి రామారావు, పర్ష బక్కయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పుంజుకుంటున్న తయారీ రంగం

**ముంబై :**

భారతదేశ తయారీ రంగంలో బలమైన వృద్ధి, ఆశాజనక ఫలితాలు నమోదు కొనసాగుతోంది. ఫ్యాక్టరీ కార్యకలాపాల్లో వేగ వృద్ధి పెరిగింది. బలమైన పారిశ్రామిక ఆర్డర్లు, ఉత్పత్తి నేపథ్యంలో భారతదేశ తయారీ పరిశ్రమ ఈ క్యాలెండర్ సంవత్సరంలో ఇప్పటివరకు అత్యంత వేగవంతమైన రేటుతో పరుగులు తీస్తోంది. 2023 ఏప్రిల్ నెలలో, ఎస్ అండ్ పి గ్లోబల్ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ 57.2 వద్ద ఉంది. ఇది, గత నాలుగు నెలల కంటే గరిష్ట స్థాయి. ప్రధానంగా కొత్త ఆర్డర్లు, ఔట్‌పుట్ వంటి మంచి వృద్ధి గణాంకాల ఆధారంగా ఇది సాధ్యమైందని పర్చేజింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండెక్స్ సర్వేలో వెల్లడైంది. పీఎంఐ లోని అన్ని విభాగాలు ఏప్రిల్ నెలలో బలమైన సహకారం అందించాయి. అంతకుముందు నెల, 2023 మార్చిలో పీఎంఐ 56.4 స్థాయిలో ఉంది. భారతదేశ ఆర్థిక వృద్ధి వేగంగా ఉందని, ప్రస్తుత ప్రపంచ సవాళ్ల వాతావరణంలో ఇది ఒక మంచి సంకేతమని ఎస్ అండ్ పి గ్లోబల్ నిర్వహించిన సర్వే వెల్లడించింది. అనేక ఇతర దేశాల్లో నెమ్మదిగా ఉన్న ఆర్థిక వృద్ధి రేటు ఆందోళన కలిగిస్తున్నా, భారతదేశంలో తయారీ పెరుగుదలను మంచి సంకేతంగా చూడాలని తెలిపింది. "కొత్త ఆర్డర్లలో బలమైన ఒ వేగవంతమైన విస్తరణను ప్రతిబింబిస్తూ, ఏప్రిల్‌లో ఉత్పత్తి వృద్ధి మరో ముందడుగు వేసింది. తక్కువ ధర ఒత్తిళ్లు, మెరుగైన అంతర్జాతీయ అమ్మకాలు, సరఫరా గొలుసు పరిస్థితులను మెరుగుపడడం వల్ల కంపెనీలు కూడా లాభపడ్డాయి" – ఎస్ అండ్ పి గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్‌లో ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా భారతీయ ఉత్పత్తి కంపెనీలు ముందడు గులు వేయా దానికి విస్తారమైన అవకా శాలను కలిగి ఉన్నట్లు కనిపిస్తోందని లిమా అంచనా వేశారు. 2023లో కొత్త ఆర్డర్లలో బలమైన ఇన్‌ఫ్లోస్ కనిపించడం మాత్రమే కాదు, ఉద్యోగ కల్పన ద్వారా ఉత్పత్తి సామర్థ్యాలు పెరిగాయని చెప్పారు. కొత్త ఆర్డర్లు, ఫ్యాక్టరీ ఔట్‌పుట్ రెండూ 2022 డిసెంబర్ నుంచి అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్నాయి. గత 13 నెలల్లో మొదటిసారిగా 2023 మార్చిలో క్షీణత కనిపించినా, ఏప్రిల్‌లో ఉద్యోగ నియావ ౹కాలు పెంచుకోవడంతో ఔట్‌పుట్‌లో బలమైన వృద్ధి సాధ్యమైంది. తయారీ పీఎంఐ సంఖ్య 50 కంటే తక్కువగా ఉంటే, ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని అర్థం. అదే సమయంలో, ఇది 50కి మించి నమోదైతే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని అర్థం. 2022-23 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో దేశ తయారీ రంగం పటిష్టమైన పనితీరును కనబరిచింది. ఇప్పుడు, 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి నెలలోనూ వచ్చే మెరుగైన పనితీరు కనబరిచింది, మాన్యుఫాక్చరింగ్ పీఎంఐ స్థాయి దానిని ప్రతిబింబించింది.

# కలకలం రేపుతున్న జన జాగరణ ఫ్లెక్సీలు

**విశాఖపట్టణం :**

విశాఖపట్నంలోని మధురవాడ ఐటీ హిల్స్ వద్ద ముఖ్యమంత్రి జగన్ ను విమర్శిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కలకలం రేపాయి. రాజధాని లేని రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం అంటు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జన జాగరణ సమితి పేరుతో ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రేపు ఐటి హిల్స్ లో అదాని డేటా సెంటర్ కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలోనే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. విశాఖపట్నం రుషికొండలో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఇంటికి వెళ్లే దారిలో 'రాజధాని లేని రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం- సుస్వాగతం' అంటూ ఫ్లెక్సీలు కట్టి జన జాగరణ సమితి వినూత్న నిరసన తెలిపింది. ఈ సందర్భంగా జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులలో అంతటి గొప్ప రికార్డు సృష్టించిన జగన్ కు ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా సన్మానం చేసి "క్యాపిటల్ లెస్ సీఎం" బిరుదు ఇవ్వాలని కోరారు. ఎన్నికలకు ఏడాది ముందు మూలపేట పోర్టు, భోగాపురం ఎయిర్ పోర్టు, అదాని డేటా సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ముఖ్యమంత్రి జగన్ ఉత్తరాంధ్రుల చెవిలో పూలు పెట్టాలని చూస్తున్నారని, ఇక్కడ ప్రజలు ఎవరు కూడా జగన్ ను నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. అంతేకాకుండా 29 వేల మంది అమరావతి రైతు కుటుంబాల కాపురాలను రోడ్డున పడేసి ముఖ్యమంత్రి జగన్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి మాత్రమే విశాఖపట్నంలో కాపురం పెడతానని ప్రకటించారని ఉత్తరాంధ్రవాసులు చర్చించుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పై స్వామి భక్తి నిరూపించుకోవడానికి ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేసిన జన జాగరణ సమితి నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ డైవర్షన్ పాలిటిక్స్ కు వ్యతిరేకంగా ఉత్తరాంధ్ర వాసులను జాగృతం చేయడానికి ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వెనకడుగు వేయబోమని జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు హెచ్చరించారు.

# ఆహ్వానం రాకపోవడం వల్లే గవర్నర్ హాజరుకాలేదు

**హైదరాబాద్ :**



రాజ్‌భవన్, ప్రగతిభవన్ మధ్య పంచాయతీ ముగిసిందని అందరూ అనుకున్నారు. గవర్నర్ తమిళి సై సీఎం కేసీఆర్ మధ్య సయోధ్య కుదిరిందని భావించినా తాజా పరిణామాలతో విభేదాలు తెరపైకి వచ్చాయి. ఈసారి గవర్నర్ వర్సెస్ ప్రగతిభవన్ మధ్య కొత్త లొల్లి మొదలైంది. మంత్రి జగదీష్‌రెడ్డి ఆరోపణలపై రాజ్‌భవన్ స్పందించింది. సచివాలయం ప్రారంభోత్సవానికి ఈర్ష్యతోనే గవర్నర్ రాలేదంటూ జగదీష్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. జగదీష్‌రెడ్డి విమర్శలకు గవర్నర్ తమిళిసై సమాధానమిచ్చారు. కొత్త సచివాలయం ప్రారంభోత్సవానికి ఎలాంటి ఆహ్వానం అందలేదని తెలిపారు. గవర్నర్‌కు ఆహ్వానం పంపించారనేది తప్పుడు ప్రచారమని పేర్కొన్నారు. "మాకు ఎలాంటి ఆహ్వానం అందలేదు. ఆహ్వానం రాకపోవడం వల్లే గవర్నర్ హాజరుకాలేదు" అని రాజ్‌భవన్ కార్యాలయం నోట్ రిలీజ్ చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన సచివాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర అధికార పక్ష ప్రజాప్రతినిధులందరూ హాజరయ్యారు. గవర్నర్ తమిళిసై, ప్రతిపక్ష నేతలు మాత్రం హాజరు కాలేదు. సచివాలయ ప్రారంభ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించింది. ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్ర గవర్నర్ తమిళిసైకి ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ప్రభుత్వం ఆహ్వానం పంపింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించింది. ఎమ్మెల్యేలకు ఆయా జిల్లాల అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆహ్వానాలను పంపించారు. అలాగే ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించారు. కానీ, గవర్నర్‌తో పాటు ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులు కూడా గైర్హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు ఏ పార్టీకి చెందినా.. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు హాజరవడం ఆనవాయితీ.

సచివాలయ నిర్మాణ విషయంలో మొదటి నుంచి ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పాత సచివాలయం బాగానే ఉందని, దాన్ని కూల్చవద్దని ప్రతిపక్ష పార్టీలు చెప్పాయి. ఇంత భారీగా ఖర్చు చేసి కొత్త సచివాలయాన్ని నిర్మించాల్సిన అవసరం లేదని విమర్శించాయి. సచివాలయ భవన నిర్మాణ నిధులతో రాష్ట్రంలో నూతనంగా ఆస్పత్రులను నిర్మించాలని ప్రతిపక్షాలు సూచించాయి. కానీ, ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో విపక్షాలు కొత్త సచివాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఇక గవర్నర్ తమిళిసైతో రాష్ట్ర ప్రభుత్వానికి సత్సంబంధాలు లేవు. గత కొంత కాలంగా ప్రభుత్వం తీసుకుంటున్న పలు నిర్ణయాలను గవర్నర్ వ్యతిరేకించారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులపైనా గవర్నర్, ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సచివాలయ ప్రారంభోత్సవానికి గవర్నర్ గైర్హాజరయ్యారు.

# మే 8న హైదరాబాద్‌కు ప్రియాంక గాంధీ

**హైదరాబాద్ :**



ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్వహించనున్న ఓ సభకు ఆమె హాజరు కానున్నారు. ప్రియాంక గాంధీ పర్యటన మే నెల 8న హైదరాబాద్ కు రానున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ క్వశ్చన్ పేపర్ల లీకేజీ వ్యవహారంపై తెలంగాణ పీసీసీ నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన సభలో ఆమె పాల్గొంటారని తెలుస్తోంది. నిజానికి ఈనెల 5 లేదా 6న సరూర్ నగర్ స్టేడియంలో జరగాల్సి ఉంది. ఆ సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరవుతారని ఇంతకుముందే ప్రకటించారు. కానీ, ఇదే సభ 8వ తేదీకి వాయిదా పడినట్లు తెలిసింది. ప్రస్తుతం ప్రియాంక గాంధీ కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. అక్కడి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ నెల 8తో ముగియనుంది. అక్కడి నుంచి ఢిల్లీకి తిరిగివెళ్తూ ఆమె హైదరాబాద్‌కు వస్తారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకు ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తుండగా.. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలో ప్రచార వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఇప్పటికే ప్రచారంలో బిజీగా ఉన్నారు. మైసూరు-చామరాజనగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని ముగించిన ప్రియాంక గాంధీ ఇప్పుడు మాండ్యా, కోలార్, బెంగళూరు, బెంగళూరు గ్రామీణ ప్రాంతాల్లో నేడు ప్రచారం నిర్వహించి, పార్టీ అభ్యర్థుల కోసం ప్రచారం చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మండ్యలో నిర్వహించే సదస్సులో ప్రియాంక గాంధీ పాల్గొంటారు. ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు చింతామణి, 5.30 గంటలకు హోస్కోటే, 7.15 గంటలకు నగరంలోని సి.విరమణలో పార్టీ అభ్యర్థుల ప్రచారంలో పాల్గొంటారుఇటీవలి సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. రాబోయే రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కర్ణాటకలో అంగన్‌వాడీ కార్యకర్తల గౌరవ వేతనాన్ని ? 11,500 నుండి ? 15,000 కు, మినీ అంగన్‌వాడీలకు ? 7,500 నుండి ? 10,000 కు పెంచుతామని ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. బెల్గాం లోని ఖానాపూర్‌లో జరిగిన బహిరంగ ర్యాలీలో ప్రియాంక మాట్లాడుతూ పార్టీ అక్రిడిటెడ్ సోషల్ హెల్త్ వర్కర్స్ (ఆశా) కార్యకర్తల గౌరవ వేతనాన్ని నెలకు – 8,000, మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పనిచేసే మహిళలకు ? 5,000 కు పెంచుతామని అన్నారుఅంగన్‌వాడీ కార్యకర్తలకు పదవీ విరమణ లేదా అకాల మరణానంతరం వారి నామినీలకు ? 3 లక్షలు, మినీ అంగన్‌వాడీలలో పనిచేస్తున్న వారికి ? 2 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికార భారతీయ జనతా పార్టీ నేతలు ఎలా దోచుకున్నారో, ప్రజలు ఎలా మోసపోయారో రాష్ట్ర ప్రజలు అడుగడుగునా చూస్తున్నారని అన్నారు. అన్ని పార్టీల అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో బిజీగా ఉన్నారు. అన్ని తాలూకాలు, జిల్లాలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి. కాంగ్రెస్ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా భారీ ప్రచారంతో దూసుకుపోతోంది. కర్ణాటకలో అధికారాన్ని అధిరోహించే లక్ష్యంతో బలంగా ఉంది. మరోవైపు రాష్ట్రంలో కీలక పాత్ర పోషిస్తున్న లింగాయత్ ఓటు బ్యాంకుపై కన్నేసిన ఆ పార్టీ ఆ వర్గాన్ని తమవైపు తిప్పుకునే పనిలో పడింది. దీనికి సంబంధించి ప్రియాంక గాంధీ వాద్రా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు భారీ ప్రచారంలో తలమునకలై ఉన్నారు.

# చిట్ పేరుతో మోసాలు

**రాజమండ్రి :**

రాజమండ్రిలో టీడీపీకి చెందిన ఆదిరెడ్డి శ్రీనివాస్, ఆదిరెడ్డి అప్పారావును ఏపీ సీఐడీ పోలీసులు అరెస్టు చేయడంపై వైఎస్ఆర్ సీపీ ఎంపీ మార్గాని భరత్ స్పందించారు. తండ్రీ, కుమారులైన వీరిని రెండు రోజుల క్రితం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే, వీరు కుంభకోణాలకు పాల్పడడం వల్లే అరెస్టు చేశారని మార్గాని భరత్ ఆరోపించారు. వారు జగజ్జనని చిట్స్ పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తమ చిట్ ఫండ్ కంపెనీలో ప్రజల నుంచి సేకరించిన డబ్బులను వారి మరో కంపెనీలకు మళ్లించి ప్రైవేటు ఆస్తులు కొనుగోలు చేశారని అన్నారు. ఎంపీ భరత్ మంగళవారం (ఏప్రిల్ 2) రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. ఆదిరెడ్డి శ్రీనివాస్, అప్పారావు విషయంలో కక్ష సాధింపుకు ప్రభుత్వం పాల్పడిందని కొందరు అంటున్నారని, ఆదిరెడ్డిని అరెస్టు చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని మార్గాని భరత్ అన్నారు. ఆదిరెడ్డిపై ఫోర్జరీ సంతకాలు చేసిన కేసు కూడా ఉందని అన్నారు. చిట్ ఫండ్స్ చట్టం సెక్షన్-5 ప్రకారం అరెస్టులు జరిగాయని, 20 వేలకు మించిన లావాదేవీలపై క్యాష్ రిసీట్స్ తీసుకోవడానికి అవకాశం లేదని అన్నారు. కానీ, కోట్ల రూపాయల లావాదేవీలు జగజ్జననిలో జరిగినట్టు అధికారులు గుర్తించారని అన్నారు. ఎక్కడా నిబంధనలు పాటించలేదని అన్నారు. అక్రమాలు చేసే సంస్థలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోదని చెప్పారు. జగజ్జనని కూడా మార్గదర్శి సంస్థలాంటిదేనని, జగజ్జనని చిట్ ఫండ్ బాధితులు ఎంతోమంది ఉన్నారని చెప్పారు. 'చిట్ ఫండ్ 1982 ప్రకారం నిబంధనలు అంటూ ఉన్నాయి. దేశ వ్యాప్తంగా బోర్డు తెప్పేసిన కంపెనీలు చాలా ఉన్నాయి. శారద చిట్స్, సహారా చిట్స్ మోసాలు పార్లమెంట్ ను కుదిపేశాయి. సత్యం స్కాం, అగ్రి గోల్డ్ కూడా ప్రజల సొమ్మును మళ్లించారు. వ్యాపారస్తులకు మేము వ్యతిరేకం కాదు. ప్రోపర్ రికార్డ్ మైంటైన్ చేయకుండా మోసాలు జరుగుతున్నాయి. మహానాడు దగ్గర పడుతుందని అరెస్ట్ చేశామని వైఎస్ఆర్ సీపీ నేతలపై మండిపడడం కరెక్ట్ కాదు. వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ తీసేస్తామని దమ్ముంటే మహానాడులో తీర్మానం చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా సీఐడీ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేస్తున్నారు. ప్రోపర్ రికార్డ్ మైంటైన్ చేయకుండా మోసాలు జరుగుతున్నాయి. మహానాడు దగ్గర పడుతుందని అరెస్ట్ చేశామని వైఎస్ఆర్ సీపీ నేతలపై మండిపడడం కరెక్ట్ కాదు" అని మార్గాని భరత్ అన్నారు. రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని భర్త ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ను ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వాసుతో పాటు ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీనివాస్ ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా పనిచేస్తున్నారు. తండ్రీ, కుమారుడు ఇద్దర్నీ రాజమండ్రి సీఐడీ కార్యాలయానికి పోలీసులు తరలించారు. అయితే ఈ ఇద్దర్ని ఏ విషయంలో అరెస్ట్ చేశారనే విషయం తొలుత ఎవరికీ తెలియలేదు. చిట్ ఫండ్ కేసులో అరెస్ట్ చేశారా? లేదా మరో కేసులో అరెస్టు చేశారా? అనే దానిపై స్పష్టత రాలేదు. టీడీపీ నేతలపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అక్రమ అరెస్టులు చేశారని టీడీపీ నేతలు సీఐడీ కార్యాలయం ఎదుట కూడా ఆందోళన చేపట్టారు. వారి అరెస్టు తర్వాత మాజీ సీఎం చంద్రబాబు ఆదిరెడ్డి భవానీకి ఫోన్ చేసి పరామర్శించారు.

# పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

**జగిత్యాల,**



డిగ్రీ అర్హత పెట్టి నోటిఫికేషన్ విడుదల చేసి నెగటివ్ మార్కులతో నిర్వహించిన పోటీ పరీక్షలో విజయం సాధించిన వారిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించి నాలుగు సంవత్సరాల పాటు కాంట్రాక్టు పద్ధతిలో దేశాభివృద్ధికి పట్టుబొమ్మలైన గ్రామపంచాయతీలకు కార్యదర్శులుగా సేవలందించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని బిజెపి ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలియజేసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసిన క్షేత్రస్థాయి సహాయకులను రాష్ట్ర ప్రభుత్వం తొలగించడం వల్ల అట్టి విధులను కూడా గ్రామపంచాయతీ కార్యదర్శులు అదనంగా నిర్వర్తించారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఇంటికో ఉద్యోగం అన్న కేసీఆర్ ఉన్న ఉద్యోగాలు తొలగిస్తూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల సంఖ్య కంటే అదనంగా భర్తీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నిర్వహించిన పల్లె ప్రగతి, గ్రామజ్యోతి, నర్సరీల పెంపకము ,వైకుంఠధామము, డంపింగ్ యార్డుల నిర్మాణం వంటి విషయాలలో ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వానికి సహకరించారని అన్నారు,లాక్ డౌన్ సమయంలో కూడా పంచాయతీ కార్యదర్శులు తమ ప్రాణాలను పణంగా పెట్టి గ్రామాల్లో పారిశుద్ధ్యము, ఇంటింటా సర్వే చేయడం లాంటి సేవలు అందించారని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కాంట్రాక్ట్ అనే పదము తనకు నచ్చదని అధికారంలోకి రాగానే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని మాట ఇచ్చి మోసం చేస్తున్నారని అందుకే తెలంగాణ ప్రజలు కేసిఆర్ కు కాంట్రాక్టు పద్ధతిలో ఐదు సంవత్సరాల కాల పరిమితానికి అధికారం ఇచ్చారని వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఐదు సంవత్సరాల కాలం పూర్తి అవుతున్నందున కేసీఆర్ కు ఇచ్చిన అధికారాన్ని ప్రజలు రద్దుచేయనున్నారని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విషయంలో తమ మద్దతు అన్నివేళలా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పట్టణ అధ్యక్షులు సంగెపు గంగారం, బెజ్జారపు లవన్ కుమార్, దళితమోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండారు లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, నలుమసు వైకుంఠం, గాజు భాస్కర్, పోగుల గుండయ్య, కస్తూరి రాజన్న, కాశెట్టి హరీష్, ఆనందాసు నవీన్, బాకీ అనిల్ ఆప్పం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

ప్రజా తపన
prajathapana.com

# ఎకో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జేడి చక్రవర్తికి అవార్డు



మన చిత్రాలు, మన నటీనటులకు ఇప్పుడు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తోంది. దేశవిదేశాల్లో మంచి గుర్తింపు లభిస్తోంది. ఇప్పుడు నైజీరియాలో ప్రతిష్టాత్మకంగా భావించే ఎకో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మన హీరో జేడీ చక్రవర్తికి అవార్డు లభించింది. జేడీ చక్రవర్తి హీరోగా, విలన్‌గా, విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయనకు ఎకో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అరుదైన అవార్డు లభించింది. ఎకో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జేడీ చక్రవర్తికి బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ కేటగిరీలో అవార్డు వచ్చింది. దహిణి ది విచ్ అనే సినిమాలోని నటనకు గానూ ఉత్తమ సహాయ నటుడిగా అవార్డు లభించింది. దీంతో జేడీ చక్రవర్తి మీద ప్రశంసలు కురిపిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో జేడీ చక్రవర్తికి ఈ గుర్తింపు లభించడంతో ఆయన అభిమానులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది వరకు ఆస్ట్రేలియాలోనూ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా అవార్డును అందుకుంది. ఈ సినిమాకు రాజీవ్ టచ్‌రివర్ దర్శకత్వం వహించారు. సునితా కృష్ణన్, ప్రదీప్ నారాయణన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. తనిష్ట ఛటర్జీ, జేడీ చక్రవర్తి, శ్రుతి జయన్ వంటి వారు ముఖ్య పాత్రల్లో నటించారు. ఇక ఇప్పటికే ఈ సినిమాకు 18 అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి.

# 'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూమ్ 3' ఈ వారం విడుదల



'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూమ్ 3' ఈ వారం విడుదలకానుంది. అందుకే అభిమానులలో ఉత్సాహం రెట్టింపు స్థాయికి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరూ ముఖ్యంగా భారతీయ అభిమానులు తమ అభిమాన గ్రూట్ కోసం ఎదురుచూస్తున్నారు అందులో మన సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ కూడా ఒకరు. గ్రూట్ ప్రపంచవ్యాప్తంగా చాలా మంది అభిమానుల హృదయాల్లో తన ముద్ర వేసుకున్నాడు. సల్మాన్ ఖాన్ తక్కువ మాటలు మాట్లాడే వ్యక్తి. ఈ వీడియోలో సల్మాన్ తన రోజువారీ సినిమా ప్రమోషన్‌లలో లానే హాస్యభరితమైన టేక్ తో గ్రూట్ స్టైల్‌లో ఉన్నాడు.

మే 5 న.!

మార్వెల్ స్టూడియోస్ యొక్క "గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూం. 3" ఈ శుక్రవారం ఆంగ్లం, హిందీ, తమిళం మరియు తెలుగు భాషలలో విడుదలకానుంది.

# ఛత్రపతి యాక్షన్ ధమాకా ట్రైలర్ విడుదల



డైనమిక్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌లో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ ఫిల్మ్ 'ఛత్రపతి' తో బాలీవుడ్‌లో గ్రాండ్ డెబ్యూ చేస్తున్నాడు. రాజమౌళి బ్లాక్‌బస్టర్ ఛత్రపతికి రీమేక్ గా అదే టైటిల్ తో ఈ చిత్రాన్ని గ్రాండ్ తెరకెక్కించారు. స్టార్ డైరెక్టర్ వి వి వినాయక్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈ నెల 12న విడుదల కానుంది. ఈ సినిమా పవర్ ప్యాక్డ్ టీజర్ భారీ బజ్‌ని క్రియేట్ చేసింది. మేకర్స్ ఈరోజు థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరో పొరుగు దేశంలో అల్లర్ల తర్వాత పాకిస్తాన్ నుండి భారతదేశానికి వలస వచ్చిన తన తల్లి, తమ్ముడి కోసం వెతుకుతుంటాడు. అతను తన ప్రజల హక్కుల కోసం పోరాడటానికి పవర్ ఫుల్ వ్యక్తులకు వ్యతిరేకంగా వెళ్తాడు. తల్లి తుపాకీతో కథానాయకుడిని కాల్చి చంపడం తో ట్రైలర్ పూర్తయింది.

సినిమా బ్యాక్‌డ్రాప్‌ని మార్చి దర్శకుడు వివి వినాయక్ ఛత్రపతిని యాక్షన్ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కించారు. యాక్షన్ ధమకేదార్ ట్రైలర్ మాస్ కి పండగలా వుంది. టైటిల్ రోల్‌లో శ్రీనివాస్ బెల్లంకొండ రగ్డ్ అండ్ మాస్‌గా కనిపించాడు. తన పాత్రని చాలా యీజ్ తో చేశారు. ఎమోషనల్ సీన్స్‌లోనూ అద్భుతంగా నటించాడు. తల్లీ కొడుకుల ఎమోషన్ ఆకట్టుకున్నాయి. నుష్రత్ భరుచ్చా హీరోయిన్ పాత్రలో గ్లామరస్‌గా కనిపించింది.

నిజార్ అలీ షఫీ సినిమాటోగ్రఫీ అత్యున్నతంగా ఉంది. తనిష్క్ బాగ్చి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా మాస్ , యాక్షన్ సైడ్‌ని ఎలివేట్ చేసింది. పెన్ స్టూడియస్ నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి. విమర్శకుల ప్రశంసలు పొందిన, కమర్షియల్ గా విజయవంతమైన చిత్రాలను రూపొందించడంలో పేరుపొందిన పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండగా, పెన్ మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ధవల్ జయంతిలాల్ గడా ,అక్షయ్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తారు. భారీ బడ్జెట్ తో ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మిస్తున్నారు. ఒరిజినల్‌కి కథను అందించిన రాజమౌళి తండ్రి కెవి విజయేంద్ర ప్రసాద్ రీమేక్ వెర్షన్‌కి రచయిత. భారతదేశంలోనే అత్యంత బిజీ టెక్నీషియన్లలో ఒకరైన సునీల్ బాబు ప్రొడక్షన్ డిజైనర్. ఈ చిత్రానికి మయూర్ పూరి డైలాగ్స్ అందిస్తున్నారు.

# అంతం కాదిది ఆరంభం' టైటిల్ లుక్ పోస్టర్ విడుదల



క్రసెంట్ సినిమాస్, కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నూతన దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'అంతం కాదిది ఆరంభం'. పవర్ ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రభు పౌల్‌రాజ్, సిరాజ్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర టైటిల్ లుక్ పోస్టర్‌ని టాలెంటెడ్ యాక్టర్ జె.డి. చక్రవర్తి ఆవిష్కరించి.. చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

టైటిల్ లుక్ పోస్టర్ అనంతరం జె.డి. చక్రవర్తి మాట్లాడుతూ.."టైటిల్ చూడగానే.. అరే ఇంత మంచి టైటిల్‌ని ఇప్పటి వరకు అంతా మిస్ అయ్యారేంటి? అని అనిపించింది. అందుకే నిర్మాత సిరాజ్‌ని టైటిల్ రిజిస్టర్ చేయించారా? అని అడిగాను. ఒకవేళ చేయించకపోతే నేను కొట్టేసేవాడిని. కథలు కొట్టేయడం కామన్.. ఇవాళ సరైన టైటిల్ దొరకడం లేదు. 'అంతం కాదిది ఆరంభం' అనేది పాజిటివ్ అండ్ అద్భుతమైన టైటిల్. నేను చిన్నతనంలో ఉన్నప్పుడు ఇదే టైటిల్‌తో సూపర్‌స్టార్ కృష్ణగారు సినిమా చేశారు. విజయనిర్మలగారు ఆ సినిమాకి డైరెక్టర్. హైదరాబాద్ సుదర్శన్ 70ఓంలో రిలీజైంది. ఏంటీ.. గూగుల్ చూసి చెబుతున్నానని అనుకుంటున్నారేమో.. కాదు.. నేనప్పుడు ఆ థియేటర్‌లో సినిమా చూశాను కాబట్టి చెబుతున్నాను. అలాగే.. అన్నం అంతా చూడక్కరలేదు.. అనే సామెతలా.. ఈ టైటిల్ చూస్తుంటే ఇది మంచి సినిమా అని ఖచ్చితంగా నమ్మవచ్చు. న్యూ టీమ్ అంతా కలిసి చేస్తున్న ఈ చిత్రం ఘన విజయం సాధించి.. అందరికీ మంచి పేరు తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నాను. అందరికీ ఆల్ ద బెస్ట్" అని తెలిపారు. ఈ సందర్భంగా దర్శకనిర్మాతలు పోస్టర్ విడుదల చేసిన జె.డి. చక్రవర్తికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలను తెలియజేస్తామని ప్రకటించారు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950